సనాతన సారథి

నవంబర్ 2021

రూ. 10/-

30-09-2021 వ తేది శుకబ్రహ్మాశ్రమమునకు విచ్చేసిన వశిష్ఠాశ్రమ స్థాపకులు
శ్రీ స్వస్వరూపానందగిరి స్వాములవారు, వారి బ్రహ్మవిద్యాపాఠశాల విద్యార్థులు

ॐ వేదాంతభేరి ॐ

సంస్థాపకులు : శ్రీశ్రీశ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

సంపుటము : 54 నవంబరు 2021 సంచిక : 11

సంపాదకులు
శ్రీ విద్యాస్వరూపానందగిరి స్వాములవారు

సంపాదక మండలి
శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు
శ్రీవిజయానంద బ్రహ్మచారి
కె.ఈశ్వర్
డాక్టర్ సముద్రాల లక్ష్మణయ్య,శిరోమణి, ఎం.ఎ.,
డాక్టర్ కె.సర్వోత్తమరావు,ఎం.ఎ., పి.హెచ్.డి.,

శాశ్వత పోషక చందా రూ. 2000/- అంతకుమించి

సంవత్సర చందా రూ. 100/-లు , విడి సంచిక రూ. 10/-లు
విదేశాలకు సంవత్సర చందా (ఎయిర్ మెయిలు) 20 డాలర్లు

చందా పంపవలసిన అడ్రసు :
శ్రీ శుకబ్రహ్మాశ్రమము,
స్వామి విద్యాప్రకాశానంద నగర్,
శ్రీ శుకబ్రహ్మాశ్రమము (పోస్టు)
శ్రీకాళహస్తి, పిన్ - 517640
ఫోన్ : 08578- 222239

చందాదారులు ఉత్తర ప్రత్యుత్తరాలలో తమ చందా నెంబరు తప్పక వ్రాయవలెను.

Printed & Published by Sri Vidyaswarupanandagiri swami on behalf of Sri Sukabrahma Ashramam and Printed by B.Viswanadham at C.N. Printer, TIRUPATI, Andhra Pradesh; Published at Sri Sukabramhasramam, Swami Vidyaprakashananda Nagar, Sri Sukabramhasramam Post, Srikalahasti-517 640, Chittoor Dist., Andhra Pradesh.
Editor : SRI VIDYASWARUPANANDA GIRI SWAMI

ఓం వేదాంతభేరి ఓం

అనుష్ఠాన వేదాన్తాన్ని బోధించు మాసపత్రిక

సంపుటము : 54 నవంబరు 2021 సంచిక : 11

విషయ సూచిక

01. ప్రార్థన - 05
02. గొప్ప లాభము - శ్రీవిద్యాప్రకాశానందగిరిస్వాములవారు - 06
03. నేడు ఎట్టి పత్రికలు కావాలి-శ్రీసద్గురు మలయాళస్వాములవారు - 09
04. మనీషా పంచకమ్ - శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు - 10
05. పరమాత్మ - శ్రీ సర్వాత్మానందగిరి స్వాములవారు - 14
06. మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ - డా॥ సముద్రాల లక్ష్మణయ్య - 18
07. శ్రీకృష్ణ లీలలు - ఇన్ద్ర గర్వభంగము
- శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారు - 22
08. మీ జీవితం స్వర్గం కావాలా? - శ్రీ స్వామి రామతీర్థ - 24
09. వినదగు నెవ్వరు చెప్పిన .... ఆచార్య శ్రీ కె.సర్వోత్తమరావు - 25
10. శ్రీ మదాంధ్ర భాగవతం - తృతీయ స్కంధం
- ఆచార్య జక్కంపూడి మునిరత్నం - 29
11. కర్నాటక సంగీత త్రిమూర్తులు - డా॥ సరస్వతీ వాసుదేవ్ - 32
12. ముణ్డకోపనిషత్తు - 38
13. రామావతార ప్రశస్తి - రేవూరు శోభాదేవి - 40
13. వార్తలు - 42

ముఖచిత్రం - భగవాన్ శ్రీ సత్యసాయిబాబా

04-11-2021 దీపావళి, **14-11-2021** గురునానక్ జయన్తి
19-11-2021 కార్తీక పౌర్ణమి, **20-11-2021** సింధునది పుష్కరాలు
23-11-2021 శ్రీ సత్యసాయిబాబా జయన్తి

ఇందులోని వ్యాసముల భావములకు వ్యాస రచయితలే బాధ్యులు

ప్రార్థన

ఓం యశ్ఛందసామృషభో విశ్వరూపః । ఛన్దోభ్యో ఽ ధ్యమృతాథ్యంబభూవ । సమేంద్రో మేధయా స్పృణోతు । అమృతస్యదేవధారణో భూయాసమ్ । శరీరం మే విచర్షణమ్ । జిహ్వా మే మధుమత్తమా । కర్ణాభ్యాం భూరివిశ్రువమ్ । బ్రహ్మణః కోశో ఽ సి మేధయా పిహితః । శ్రుతం మే గోపాయ ॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః ॥

తా ॥ అమృత స్వరూపమగు వేదములవలన పుట్టి, వేదములలో శ్రేష్ఠమైన విశ్వరూపము, పరమేశ్వర స్వరూపమునగు ఓంకారము నన్ను మఱపు లేని బుద్ధితో స్పృశించును గాక ! ప్రకాశస్వరూపమగు ఓ ప్రణవమా ! బ్రహ్మజ్ఞానముయొక్క ధారణ నాకు అగునుగాక ! (కలుగును గాక!) నా శరీరము యోగ్యమైనది పరిశుద్ధమైనది అగునుగాక ! నా జిహ్వ (నాలుక) మాధుర్యముగలది యగునుగాక ! శ్రోత్రములచేత నేను విశేషంగా విను వాడనగుదునుగాక ! ఓంకారమా ! నీవు బ్రహ్మకు (పరమాత్మకు) స్థానమై లౌకిక ప్రజ్ఞచేత కప్పబడిన వాడవైతివి. నీవు నాయొక్క శ్రవణ జ్ఞానమును (నేను వినిన ఆత్మ జ్ఞానమును) రక్షించుమా !

ఓం భద్రం కర్ణేభిః శృణుయామ దేవాః । భద్రం పశ్యేమాక్షభిర్యజత్రాః ।

స్థిరైరంగైస్తుష్టువాగ్ంసస్తనూభిః । వ్యశేమ దేవహితం యదాయుః ।

స్వస్తి న ఇంద్రో వృద్ధశ్రవాః । స్వస్తి నః పూషా విశ్వవేదాః । స్వస్తి న స్తార్క్ష్యో అరిష్టనేమిః । స్వస్తి నో బృహస్పతిర్దధాతు ॥ ఓం శాన్తిః శాన్తిః శాన్తిః

తా ॥ ఓ దేవతలారా ! మేము చెవుల చేత మంగళకర వాక్యములను విందుము గాక! యజన సమర్థములైన (యాగం చేయుటలో సమర్థులమైన) మేము కళ్ళతో శుభప్రదవస్తువులనే చూతుముగాక ! సుస్థిరములగు అవయవాలతో, శరీరంతోను (నీ) స్తోత్రాలను చేస్తూ మా ఆయుస్సును (ఆయుర్దాయాన్ని) పరమేశ్వర ప్రీతి కొఱకై పొందెదము అనుభవించెదము గాక ! కీర్తిమంతుడైన ఇంద్రుడు, సర్వజ్ఞుడగు సూర్యుడు, అనర్థాలను నివారించే గరుత్మంతుడు, దేవగురువు బృహస్పతి మాకు స్వస్తిని శుభాలను ఇచ్చుదురు గాక !

మా ఆధ్యాత్మిక, ఆధిదైవిక, ఆధిభౌతిక తాపములు శమించుగాక !

గొప్ప లాభము

- శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు

లోకములో ఎన్నియో సుఖములు, లాభములు కలవు, కాని అవియన్నియు శరీరముండునంతవరకే. అవి దేహముతో సంబంధము కలిగియున్నవి కావున దేహవియోగముచే వాని వియోగమున్ను సంభవించుచున్నది. విజ్ఞుడగువాడు క్షణిక సుఖములను, తాత్కాలిక లాభములను ఆశింపడు. శాశ్వత సౌఖ్యమునే ఆతడు కోరును. అనంత పరమార్థ లాభమునే అతడు కాంక్షించును. యోగవాసిష్ఠమందు నిర్వాణ ప్రకరణమున ఒకానొక విద్యాధరుని గూర్చిన గాథ కలదు. ఒక విద్యాధరుడు వేలకొలది సంవత్సరములు రాజ్యమును పరిపాలించి తుట్టతుదకు ఈ ప్రకారముగ తన అనుభవమును వెల్లడించెను.

"ఈ ప్రాపంచిక విషయ భోగములన్నిటిని, ఇంద్రియ సుఖములన్నిటిని, ఒక సంవత్సరము కాదు, రెండు సంవత్సరములు కాదు, వేల కొలది సంవత్సరములు అనుభవించితిని. పిపీలికాది బ్రహ్మ పర్యంతము గల భోగజాలమునంతను తనివితీర ఉపభోగించితిని. కాని తృప్తి కలుగ లేదు. ఇంకను అనుభవించవలెనను కాంక్ష పెరిగిపోవుచున్నది. బహుకాలము సామ్రాజ్యమునంతను పరిపాలించినను, శత్రు సేనలన్నిటిని పరిమార్చినను, అపూర్వమైన వస్తువును దేనినీ నేను బడయలేదు. తమకు చావులేకుండ వరములను బొందినవారు, ముల్లోకములను ఏకధాటిగ పరిపాలించినవారును కూడ చివరకు బూడిదలో కలిసిపోయిరి.

కాబట్టి ఏది శాశ్వతమో అట్టి పదార్థమునే నేను పొందవలయును, దేనిని పొందినచో ఇక పొందదగిన వస్తు వేదియు మిగిలియుండదో, దేనిని తెలిసికొనినచో ఇక తెలిసికొను వస్తు వెయ్యది శేషించియుండదో

అట్టి ఆత్మను గూర్చియే ప్రయత్న పూర్వకముగ నేను అన్వేషించవలెను.

ప్రాప్తేన యేన నో భూయః ప్రాప్తవ్య మవశిష్యతే
తత్ప్రాప్తౌ యత్నమాతిష్ఠేత్కష్టయాపి హి చేష్టయా ॥

ఎన్ని కష్టములకోర్చియైనను, ఎన్ని ప్రయాసల నెదుర్కొనియైనను ఆత్మనే జీవుడు పొందవలెను. అట్టి ఆత్మనే జీవితాంతములోగా అతడు సాక్షాత్కరించుకొనవలెను.

విద్యాధరుని ఈ వాక్యములు ముముక్షువులకు శిరోధార్యములు. అవశ్యమాచరణీయములు. ఎన్ని వేల సంవత్సరములో రాజ్యమును పరిపాలించి, ఎన్ని సుఖములనో అనుభవించి అనుభవించి తుదకు వానిలో సారము లేదనియు, సారభూతమైనది శాశ్వత సచ్చిదానంద పరమాత్మయే యనియు అతడు చెప్పిన వాక్యములు ఎంతయో విలువగలిగినవై యున్నవి. కాబట్టి అన్ని లాభములకంటె గొప్ప లాభము పరమార్థ లాభమేయని స్పష్టపడుచున్నది.

పూజ చేయునపుడు ఈక్రింది శ్లోకమును జనులు పఠించుచుందురు.

లాభస్తేషాం జయస్తేషాం కుతస్తేషాం పరాభవః
యేషా మిన్దీవరశ్యామో హృదయస్థో జనార్దనః ॥

ఎవరు తమ హృదయములందు జనార్దనుడగు పరమాత్మను ప్రతిష్ఠించుకొందురో అట్టి వారికి లాభము, జయము, సత్కీర్తి లభించును. భగవంతునియందు మనస్సు సంలగ్నమగుటయే జీవునకు మహాలాభము. దైవలాభమునకు మించిన లాభము ఈ ప్రపంచమున మఱేది కలదు? సంజయులవారు గీతాబోధను సమాప్తము చేయుచు ఒక్క శ్లోకములో గీతాసారమునంతను ఇవ్విధముగ తెలియజేసిరి -

యత్ర యోగీశ్వరః కృష్ణో యత్ర పార్థో ధనుర్ధరః
తత్ర శ్రీర్విజయో భూతిర్ధ్రువా నీతిర్మతిర్మమ ॥

ఎచట యోగీశ్వరుడగు శ్రీకృష్ణ పరమాత్మయొక్క ఉనికి యుండునో, ఎచట భక్తుడగు అర్జునుని యొక్క ఉనికి సంభవించునో అచట ఐశ్వర్యము, విజయము, సంపదలు, నీతి మొదలగునవియన్నియు వచ్చి చేరును. కాబట్టి భగవత్సాన్నిధ్యము అన్ని సంపదలకు అన్ని ఐశ్వర్యములకు మూలమైయున్నది.

ఒక భక్తుడు తన మనస్సును ఈ ప్రకారముగ సంబోధించి యున్నాడు.

చేతశ్చంచలతాం విహాయ పురతః సంధాయ కోటిద్వయమ్
తత్రైకత్ర విధేహి సర్వవిషయానన్యత్ర చ శ్రీపతిమ్,
విశ్రాన్తిర్హి కిమప్యహో క్వనుతయో మధ్యేతదాలోచ్యతామ్
యుక్త్యా స్వానుభవేన యత్ర పరమానందశ్చ తత్సేవ్యతామ్.

“ ఓ మనస్సా ! నీవు నీ చపలత్వమును విడనాడి ఒక త్రాసును తెచ్చి అందలి ఒక పళ్ళెమునందు ప్రపంచంలోగల సమస్త విషయములను పెట్టుము. మఱియొక పళ్ళెమందు పరమాత్మను పెట్టి తూచుము. ఏది బరువుగానుండునో, ఏది చేవగలిగియుండునో, ఏది అతులిత ఆనందము నొసంగునో, దేనియందు పరిపూర్ణ విశ్రాంతి నీకు లభించునో, దానిని నీవు యుక్తిచేతను, స్వానుభవముచేతను బాగుగ తెలిసికొని అట్టి ఆనందప్రదమగు పరమాత్మనే ఆశ్రయించి జన్మను కడతేర్చుకొనుము”

కాబట్టి జనులు ఒకింత వివేకము నాశ్రయించి ప్రపంచములో సారభూతమైన వస్తు వెయ్యదియో చక్కగ గ్రహించి, అన్ని లాభములకంటె గొప్ప లాభమేదియో మహాత్ముల ముఖతః తెలిసికొని, శాస్త్ర వాక్యములచే అద్దానిని పరిపోషించుకొని, స్వానుభవముచే అద్దానిని రూఢిపరచుకొని అట్టి ఆత్మరూప శాశ్వత సుఖమునే, పరమార్థ లాభమునే పడసి జీవితమును కృతార్థమొనర్చుకొందురుగాక !

వేదాన్తభేరి పాఠకులకు, పోషకులకు దీపావళి శుభాకాంక్షలు

నేడు ఎట్టి పత్రికలు కావాలి ?

- సద్గురు శ్రీ మలయాళస్వాములవారు

కరుణామూర్తియగు సర్వేశ్వరుని యొక్కయు, పరమపావనులగు మహర్షుల యొక్కయు కృపవలన లోకములో శాన్తియు, కరుణయు, భక్తియు వర్ధిల్లునుగాక !

లోకములో జనులు శాన్తి సౌఖ్యముల బొందవలసియుండిన బాహ్య ధనముతో సహా ఆత్మ ధనమును గూడ గలిగియుండవలెను. కావుననే మన పూర్వులు, స్వరాజ్యమనియు, స్వారాజ్యమనియు అనగా ఆత్మరాజ్యమనియు రెండు భాగములు జేసిరి. మానవుడు దేవత్వమునకును, పశుత్వమునకును మధ్యనుండువాడు. దేవతలకు దేహసుఖమును గురించిన విచారణ అవసరము లేదు. ఏలననగా వారు సంకల్ప సిద్ధులు. పశువులకో ఆత్మను గురించిన విచారణ లేదు. మానవుడో దేహముతోను, దైవముతోను సంబంధము గల్గియుండువాడు. పశువులకు దేహపోషణ వల్ల గలిగెడు సుఖముతో తృప్తి గలుగును. మానవుడట్లుగాదు. దేహభోగములెన్ని యుండినను ఆత్మశాన్తి, ఆత్మసుఖము, ఆత్మనిర్మలత్వము గలుగునపుడే నిరతిశయానంద సుఖమును పొందగలుగును.

కావున ప్రతి పత్రికలోను కొంతభాగము ఆత్మశాన్తిని, భూతదయను గురించిన వ్యాసములుండుట అవసరము. ఇంతే గాక మహనీయుల దివ్యోపదేశములున్ను, జీవిత చరిత్రలున్ను యెంతో ఉపయోగపడును. ఆలాగున పరిశ్రమచే పవిత్రులై ఉచ్ఛస్థానములోనికి వచ్చిన వారి కథలుండిన జనులకు ఉత్సాహకరముగా నుండును. మఱియు మానవులలో గల తారతమ్య మంతయు కేవలము కులమును గురించి మాత్రము కాదనియు గుణమును గురించియే దానికి స్థిరమైన యునికి గలదనియు గల ప్రబోధ వాక్యములున్ను లోకమున కెంతో ఉపయోగకరములు. అట్లుగానిచో జనుల యాత్మోన్నతికి అవకాశము గలుగదు.

మనీషా పంచకమ్

(గత సంచిక తరువాయి) - శ్రీ సంపూర్ణానందగిరి స్వాములవారు

శ్రీ శంకరాచార్య ఉవాచ

జాగ్రత్స్వప్న సుషుప్తిషు స్ఫుటతరా యాసంవిత్ విజృంభతే !
యాబ్రహ్మాది పిపీలికాంతతనుషు ప్రోతా జగత్సాక్షిణీ ।
సైవాహం నచదృశ్య వస్త్వితి దృఢప్రజ్ఞాపియస్యాస్తి చేత్ ।
చండాలోఽస్తు సతుద్విజోఽస్తు గురు రిత్యేషా మనీషామమ ॥

తాత్పర్యము : జాగ్రత్, స్వప్నము, సుషుప్తుల యందు ఏ జ్ఞానము బాగుగా ప్రకాశింపబడుచున్నదో, ఏది చతుర్ముఖ బ్రహ్మ మొదలుకొని చీమవరకు ప్రపంచములో గల సమస్త దేహములలో నుండి సాక్షి స్వరూపమైయున్నదో ఆ చైతన్యమే నేను, అనగా ఆ పరమాత్మయే నేను. ఈ కనపడుచున్న నామరూపాత్మమగు దృశ్యము నేను కాదు. అనే దృఢమైన జ్ఞానము ఎవనికి గలిగియున్నదో అటువంటి వాడే పవిత్రమైన విశాల హృదయం గలవాడు. ఈ లక్షణములు గలవాడు చండాలుడైనను, బ్రాహ్మణుడైనను అతడే నాకు గురువు అని శ్రీ శంకరాచార్యుల వారు చెప్పి చండాలునకు సాష్టాంగ నమస్కారము చేసెను.

విశేషార్థము : జాగ్రత్ అనగా ప్రత్యక్షముగా ఇంద్రియముల ద్వారా విషయములను గ్రహించుట. వాటితో వ్యవహరించుట. అవి స్థిరముగా నుండుట. ఉదాహరణకు దేవుని పూజ కొరకు ఒక గంట కొన్నాము. పూజా సమయంలో గంట మ్రోగిస్తూ యుంటాము ప్రతిదినము.

"ఇంద్రియార్థ సన్నికర్షజ్ఞానం ప్రత్యక్షమ్ "

శ్రోత్రము -చెవులు, త్వక్ = చర్మము, చక్షుః = నేత్రములు, జిహ్వా = నాలుక, ఘ్రాణం = ముక్కు ఈ జ్ఞానేంద్రియముల ద్వారా శబ్ద, స్పర్శ, రూప, రస, గంధములనే విషయములను గ్రహించు వ్యవహారమును జాగ్రత్ అందురు. అలాగుననే వాక్, చేతులు, పాదములు, పాయు, ఉపస్థ ఈ కర్మేంద్రియముల ద్వారా చేయు కర్మలను జాగ్రదవస్థ యందురు.

స్వప్నః : స్వప్నే కరణేషు ఉపసంహృతేషు జాగరిత సంస్కారజః ప్రత్యయః సవిషయః స్వప్న ఇత్యుక్తః ॥

స్వప్నమునందు పైన చెప్పబడిన పది ఇంద్రియములు వాటి వాటి పనులను చేయకుండా ఉపసంహరింపబడతాయి. ప్రత్యక్షముగా శబ్దాది విషయములతో సంబంధము లేకుండా ఉంటాయి. జాగ్రదవస్థలోని సంస్కారములే స్వప్నములో ఉత్పన్నమగును అని పంచ దశాకారులు, శ్రీ విద్యారణ్య స్వాములవారు విశదీకరించారు. భాష్యకారులు శ్రీరామకృష్ణ గారు వ్యాఖ్యానించిరి. అనేక జన్మ సంస్కారములు స్వప్నములో నుత్పన్నమగును. స్వప్న పదార్థములు స్థిరముగానుండవు. జాగ్రత్‌యందువలె జ్ఞాతృజ్ఞాన జ్ఞేయరూపమగు సకల త్రిపుటి కంఠ స్థితమగు, హిత నాడియందు క్రొత్తగా ఉత్పన్నమగును. ఇట్లు సకల ప్రమాణమూర్ధన్యమగు వేదము పలికెను. కొన్ని ఉపనిషత్తులలో అప్పటికపుడే నూతన పదార్థములుత్పన్నమగుచున్నవని చెప్పుచున్నవి.

" న తత్రరథా న రథ యోగా న పంథానో ।
భవంత్యథ రథాన్ రథయోగాన్ పథస్సృజతే ॥ "(బృహదారణ్యకోపనిషత్)

స్వప్నమునందు రథము లేదు. అశ్వములు లేవు. మార్గము లేదు.

అయినను స్వప్నమున కధిష్ఠానమైన సాక్షి చైతన్యముగాను, లేక బ్రహ్మ చైతన్యము గాను ఉన్నది. స్వప్నమందే రథము, అశ్వములు, మార్గము కూడా క్రొత్తగా సృజింపబడుచున్నవి. ఈశ్రుతియందు స్వప్న కాలమందు రథాదిత్రయముచేత ఉపలక్షితమైన సకల జగత్తుయొక్క నూతనోత్పత్తి చెప్పబడియున్నది. జాగ్రత్ సంస్కార జన్యలని మరియు స్వప్నమునందే నూతన సృష్టియని రెండూ అంగీకరించిన స్వప్న పదార్థము మిథ్యేగాని సత్యముగాదు. కావున స్వప్నము ప్రాతిభాసికము, కావున మిథ్యే. త్రాటిని చూసి పామని భావించునట్లు. అదీ ప్రాతిభాసికమే. ప్రాతిభాసిక పదార్థాలన్నీ సత్యంగాదు మిథ్యే. స్వప్నమునందు ఇంద్రియాలు వృత్తితో మనస్సు నందు లయమగును.

సుషుప్తి : గాఢ నిద్రను సుషుప్తి అందురు. జాగ్రత్ స్వప్న కాలంలో వస్తు సముదాయమును చూచునట్లు సుషుప్తిలో చూడలేరు. ఎందుకనగా - సుషుప్తిలో ఇంద్రియాలు వృత్తితో సహమనస్సు వృత్తితో సహ అజ్ఞానము నందు విలీనమయిన కారణంగా ఆ సమయంలో మనకి తెలియదు. జాగ్రదవస్థకు వచ్చిన తరువాత "సఖ మహమస్వాప్సం నకించి దవేదిషమ్" నేను సుఖంగా నిద్రపోయాను. ప్రకృతి విషయము లేమీ నాకు కొంచెము గూడా తెలియలేదు అని చెప్పును.

సుషుప్తిలో అవిద్యా విశిష్ట చైతన్యముతో కూడి ప్రాజ్ఞుడు అని పేరు పొందిన ప్రాజ్ఞునితో ఇంద్రియ వృత్తితో సహా మనోవృత్తి సహా అనగా అంతః కరణ వృత్తితో సహా లీనమగును. ఆ సమయంలో జీవాత్మ సాక్షిరూపంతో ద్రష్ట అగును. జాగ్రదవస్థలో ఇంద్రియ మనోవృత్తి సముదాయముతో భోక్తరూపంతో "నేను సుఖముగా నిద్రించితిని. నాకేమీ తెలియలేదు" అని చెప్పును. జాగ్రత్స్వప్నముల యందు పదార్థములు

కనుపడును. సుషుప్తి యందు ఏ పదార్థములు కనపడవు.

"జాగ్రత్స్వప్నసుషుప్తిషు స్ఫుటతరా యా సంవిత్ విజృంభతే ।" అన్నారు. సంవిత్ - అనగా జ్ఞానము. ఈ మూడవస్థలలో ఉపాధులు వాటి వ్యవహారములు మారినా జ్ఞానము ఒకటే. సాక్షియే జ్ఞానము. ఇది స్వయం ప్రభా అని ఈ విధముగా ఎవరు తెలుసుకొనుచున్నారో వారే నాకు గురువు అని నా బుద్ధి - నిశ్చయము.

"యా బ్రహ్మాది పిపీలికాంత తనుషు ప్రోతాజగత్ సాక్షిణీ" అని శ్లోకంలో రెండవచరణం చెప్పారు. త్రిమూర్తులైన బ్రహ్మ విష్ణు మహేశ్వరులు మొదలుకొని సమస్త దేవతలలోనున్న చైతన్యం, మానవులందరి స్త్రీ, పురుష సంజ్ఞ గల సమస్త దేహములలో నున్న చైతన్యం, పిపీలిక అనగా చీమ మొదలుకొని జంతువులైన సింహము, పులి, ఏనుగు, పాములు, కుక్క, పిల్లి, ఎలుక మొదలగు దేహము లన్నిటిలోను ఓత ప్రోత రూపముగా సాక్షిగానున్న పరమాత్మ ఒక్కడే అని ఎవరు తెలిసికొనుచున్నారో, మరియు "సైవాహం న చ దృశ్యవస్త్వితి దృఢ ప్రజ్ఞాయస్యాస్తి చేత్" అన్నారు. స-ఏవ-అహం = ఆ పరమాత్మయే నేను. ఈ నామ రూపాత్మకమైన దృశ్య ప్రపంచము నేను కాను. శరీరమును నేను కాను, జగదాధారభూతమైన ఆత్మనే నేను అనే దృఢాపరోక్ష జ్ఞానము నిశ్చయ పూర్వకంగా, సందేహ రహితముగా ఈ జ్ఞానము ఎవరికి ఉన్నదో అటువంటి వారు చండాలుడైనను, ద్విజుడైనను అతడే నాకు గురువని నిశ్చయముగానని శ్రీ ఆచార్యులవారు సవినయంగా చెప్పిరి.

సత్యం పలకడమే కలియుగంలో తపస్సు.

సత్యాన్ని అంటిపెట్టుకొని ఉంటే భగవంతుణ్ణి పొందగలం

- శ్రీరామకృష్ణ పరమహంస

పరమాత్మ

- శ్రీసర్వాత్మానందగిరి స్వాములవారు

పరమాత్మ పరబ్రహ్మము, సత్, భగవంతుడు, దేవుడు, ప్రత్యగాత్మ, పరంజ్యోతి అనే ఇత్యాది శబ్దాలన్నీ ఒక్క వస్తువునే సూచిస్తున్నాయి. ఒక్కొక్క సందర్భంలో ఒకొక్క వ్యక్తి చేత ఇన్ని విధాలుగా పలకబడినాయి. ప్రతినిత్యము మనుష్యులు ఇటువంటి శబ్దాలను యాదృచ్ఛింకంగా పలుకుతూండటము మనకు తెలిసినదే. ఒక శబ్దానికి గల అర్థాన్ని స్పష్టంగా గ్రహించినప్పుడే దాని వలన మనిషికి ప్రయోజనము కలగ గలదు, లేదా దాని వలన అనర్థము గూడా కలగవచ్చును. ఉదా ॥ కరెంటు తీగెను తాకితే షాక్ కలుగుతుంది అన్న దాంట్లో "షాక్" అన్న పదాన్ని అర్థం చేసుకోకుండా ఆ తీగె మీద బట్టలారేసుకోబోతే ప్రాణాపాయం కూడా కలగవచ్చును. వైద్యుడు సూచించిన ఔషధాన్నీ దాని సేవన విధానాన్నీ సరిగా అర్థము చేసుకోక ఇతర ఔషధమో లేక వాడే అన్య విధానమో అనుసరించినప్పుడు ఆరోగ్యము కలగకపోగా తెలియని జబ్బులు పుట్టవచ్చును.

ప్రస్తుతము - పరమాత్మ అనే శబ్దాన్ని స్పష్టంగా గ్రహిస్తే కలిగే లాభము ఏమిటి ? అన్నది విచారించబడుతున్నది.

తైత్తిరీయ ఉపనిషత్తు భృగువల్లిలో వరుణుడి కుమారుడైన భృగువు తన తండ్రిని బ్రహ్మ అనే దాన్ని గురించి బోధించమని ప్రార్థించాడు. దానికి సమాధానంగా "యతో వా ఇమానిభూతాని జాయంతే యేన జాతాని జీవంతి యత్ప్రయం త్యభిసంవిశంతి తద్బ్రహ్మ" అని బోధించి దాన్ని గ్రహించు అని ఉపదేశించాడు. ఎవని వలన ఈ జీవులన్నీ సృష్టించబడు తున్నాయో, పుట్టిన జీవులన్నీ ఎవని వలన జీవిస్తున్నాయో, ఎవనిని చేరి అతనిలో లీనమౌతున్నాయో అదే బ్రహ్మ అని పై మంత్రానికి అర్థము.

ఆ బ్రహ్మాన్ని తెలుసుకున్నప్పుడే యాతనామయమైన సంసారాన్ని అంతము చేసుకుని జీవి జనన మరణరహిత శాశ్వతానందస్థితిలో వుండిపోతాడు. ఇదే పరమాత్మ శబ్దాన్ని అర్థము చేసుకోవటము వలన కలిగే పరమ లాభము. యాతనామయ సంసారము అంటే 84 లక్షల రకాల ఉపాధులలో (స్థావర జంగమాత్మకమైనవి) అనేక సార్లు జనన మరణాలను, అధ్యాత్మికాధిభౌతికాధ్యాత్మిక తాపాలను అనుభవిస్తూ అంతము లేకుండా, నిర్విరామంగా తిరగటమే అని అర్థము. మరి ఆ బ్రహ్మాన్ని తెలుసుకొనవలసినది ఎవరు? - అంటే బ్రహ్మమే తాను బ్రహ్మను అని తెలుసుకోవాలి. బ్రహ్మకు తాను బ్రహ్మను అని తెలియదా ? నేనంటే ఎవరో నాకు తెలియదా? అన్న ప్రశ్నలు అర్థరహితంగా అనిపించవచ్చును. అందుచేత ఈ ప్రశ్నను లోతుగా విచారణ చేయవలసి వుంది.

"బహుస్యాం ప్రజాయేయ" అంటే నేను అనేక రూపాలలో పుడతాను అని ఒక సంకల్పము, కాలమనేది గూడా లేని సమయాన ఆ బ్రహ్మకు కలిగింది. అంటే అప్పుడు బ్రహ్మము ఒక్కటి మాత్రమే వున్నది. మరే ఇతరమైనది లేదు అని భావము. బ్రహ్మము స్వతంత్రమైనందు చేత దాని నుండి తత్క్షణము పరిణామకారి ఐన కాలమనేది పుట్టింది. అది బ్రహ్మ యొక్క శక్తి ఐన ప్రకృతికి వికారాన్ని, అంటే మార్పును కలిగించడము ప్రారంభించింది. ఆ ప్రకృతికే మాయ అని మరొక పేరు. వ్యక్తి అతడి శక్తి వేరు వేరుగా వుండవు గదా ! అగ్ని దాని శక్తి ఐన వేడి భిన్నము గాదు గదా! విత్తనము దానిలో వృక్షముగా రూపొందే శక్తి విడివిడిగా వుండవు గదా ! ఆ విధంగానే కాలము ఇంకా మాయ అన్నవి బ్రహ్మము కంటే భిన్నమైనవి కావనీ, ఆ రెండూ గూడా బ్రహ్మములోనే వున్నాయనీ అర్థము. "అహమే వాక్షయః కాలో" అని శ్రీమద్భగవద్గీత విభూతి యోగంలో పరమాత్మ తెలిపాడు.

కాల ప్రభావము చేత ప్రకృతి నుండి సత్వరజస్తమో గుణాలన్నవి,

మరిచి, ఆ అహంకారము ద్వారా చరాచరాత్మక విశ్వవైవిధ్యాన్ని దర్శిస్తూ, దానిలో గల అసంఖ్యాక వస్తుజాలంతో చిరకాలము సంతోషించాలని కోరికలను పెంచుకుంటున్నాడు. వాటి నిమిత్తంగానే కామక్రోధాది సకల వికారాలను పొందిన వాడిలాగా భ్రమిస్తూ, తనకు ఎదురైన విఘ్నాలకూ దుఃఖాలకు పరిష్కారాలను వెతుకుతూ, సంసారమన్నది వున్నదనుకుని దాన్ని దాటడానికి నిర్విరామప్రయాసను పడుతున్నాడు.

ఐతే బ్రహ్మానికి మరుపు అనే దోషమున్నదా అని సంశయము కలగవచ్చును. "సర్వస్య చాహం హృదిసన్నివిష్టో మత్తః స్మృతిః జ్ఞాన మపోహనం చ" అని శ్రీ మద్భగవద్గీత, పురుషోత్తమ ప్రాప్తి యోగంలోని శ్లోక భాగాన్ని అనుసరించి బ్రహ్మమే మరుపు అనే దాన్ని కల్పించాడు అని తెలుస్తున్నది. తను మరుపును ఆశ్రయించినందుచేత జీవత్వము ప్రాప్తించిన వాడి లాగా ప్రవర్తిస్తున్నాడు.

కాబట్టి జీవరూపములో గల బ్రహ్మము, తమ యథార్థ స్వరూపంలో గల బ్రహ్మస్వరూపులను, బ్రహ్మ తత్వాన్ని పూర్ణంగా జ్ఞాపకం చేసే ఉపనిషత్తులను, స్మృతులను, ప్రకరణ గ్రంథాలను ఆశ్రయించి జీవి లేక మనిషిని అనుకునే బ్రహ్మము తన మరుపును నాశనం చేసుకుని నిత్యమైన తన బ్రహ్మానంద స్థితిలో వుండటానికి తీవ్ర ప్రయత్నాన్ని చేయుగాక.

ఓం తత్ సత్

సద్గురు సర్వసేవ ట్రస్టుకు ఈ క్రిందివారు పైకం పంపినారు

1. పాకనాటి ప్రమీలాదేవిగారు (హైద్రాబాద్) - రూ. 30,000/-
2. అత్యం వెంకటాచలం గారు (పెనుగొండ,ప.గో.జి.)-రూ. 20,000/-
3. కంచర్ల ద్రౌపదమ్మ గారు (నేరేడు గొమ్ము) - రూ. 20,000/-
4. బి.సురేష్‌బాబు గారు (కొండూరు, సూళ్ళూరుపేట) - రూ. 20,000/

వృక్ష కాండము నుండి మూడు శాఖలు (కొమ్మలు) పుట్టినట్టు కల్పించబడ్డాయి. ఈ మూడు గుణాలు జ్ఞానక్రియద్రవ్యాలనే వాటికి కారణమైనాయి. సత్త్వగుణము నుండి మనోబుద్ధి చిత్తాహంకారాలనే వివిధ వృత్తి నామాలు గల అంతఃకరణము, శ్రోత్ర త్వక్ చక్షుజిహ్వాఘ్రాణాలు అన్న జ్ఞానేంద్రియాలు కలిగాయి. రజోగుణము నుండి ప్రాణాపానవ్యానోదాన సమానములనే పంచప్రాణాలు, వాక్పాణి పాద పాయూపస్థలు అనే కర్మేంద్రియాలు కల్పించబడినాయి. ఇక మూడవదైన తమోగుణము నుండి శబ్దస్పర్శ రూపరస గంధాలనే తన్మాత్రలు లేక విషయాలు, వాటి నుండి క్రమంగా ఆకాశవాయు అగ్నిజల పృథువులు అనే ద్రవ్యాలు ఉత్పత్తైనాయి. త్రిగుణాలచేత ఏర్పడిన వీటన్నిటికీ చతుర్వింశతి (24) తత్త్వాలు అని పేరు. ఇవన్నీ గూడా వృక్షానికి గల కాండము, శాఖలు, ఉపశాఖలు, ఆకులుగా ఊహించవచ్చును. వీటిలో ఏ ఒక్కటీ గూడా వృక్షానికన్నా వేరైనది కాదనే విషయాన్ని గురించి తెలిపే పని లేదు గదా ! ఆ విధంగానే చతుర్వింశతి తత్త్వాలన్నీ బ్రహ్మము మాత్రమే అని గ్రహించడములో కష్టమేమీ లేదు.

పైన వివరించిన చతుర్వింశతి తత్త్వాల ద్వారానే బ్రహ్మాది (చతుర్ముఖ బ్రహ్మ) స్తంబ (గడ్డిపోచ) పర్యంతము గల చరాచరజీవులు, చెట్టుకు ఫలాలు కలిగిన మాదిరి కలిగారు. కాబట్టి ఈ జీవులన్నీ పరమాత్మ నుండే ఏర్పడి పరమాత్మలోనే ఉన్నాయి. పరమాత్మ కన్నా భిన్నమైనవి కావు అన్న సత్యము చాలా స్పష్టంగా వున్నది గదా ! వృక్షము సొంతము ఫలాలు అవనట్టే, బ్రహ్మము గూడా సొంతము జీవులుగా అవలేదు అన్నది గమనించవలసిన విషయము. దీనినే "పాదోఽస్యభూతాని త్రిపాధూర్ధ్వ ఉదైత్పునః తతో విశ్వం వ్యక్రామత్ " అన్న పురుషసూక్త మంత్రము తెలుపుతున్నది. అందుచేత సంసార మన్నది ఒకటి యథార్థంగా లేదు అని భావము.

ఒక జీవోపాధిలో బ్రహ్మము తన అంశమే ఐన అహంకారము అనే తత్త్వాన్ని ఆశ్రయించి, దానితో తాదాత్మ్యమును పొంది, తన స్వరూపాన్ని మరిచి, ఆ అహంకారము ద్వారా చరాచరాత్మక విశ్వవైవిధ్యాన్ని దర్శిస్తూ, దానిలో గల అసంఖ్యాక వస్తుజాలంతో చిరకాలము సంతోషించాలని కోరికలను పెంచుకుంటున్నాడు. వాటి నిమిత్తంగానే కామక్రోధాది సకల వికారాలను పొందిన వాడిలాగా భ్రమిస్తూ, తనకు ఎదురైన విఘ్నాలకూ దుఃఖాలకు పరిష్కారాలను వెతుకుతూ, సంసారమన్నది వున్నదనుకుని దాన్ని దాటడానికి నిర్విరామప్రయాసను పడుతున్నాడు.

ఐతే బ్రహ్మానికి మరుపు అనే దోషమున్నదా అని సంశయము కలగవచ్చును. "సర్వస్య చాహం హృదిసన్నివిష్టో మత్తః స్మృతిః జ్ఞాన మపోహనం చ" అని శ్రీ మద్భగవద్గీత, పురుషోత్తమ ప్రాప్తి యోగంలోని శ్లోక భాగాన్ని అనుసరించి బ్రహ్మమే మరుపు అనే దాన్ని కల్పించాడు అని తెలుస్తున్నది. తను మరుపును ఆశ్రయించినందుచేత జీవత్వము ప్రాప్తించిన వాడి లాగా ప్రవర్తిస్తున్నాడు.

కాబట్టి జీవరూపములో గల బ్రహ్మము, తమ యథార్థ స్వరూపంలో గల బ్రహ్మస్వరూపులను, బ్రహ్మ తత్త్వాన్ని పూర్ణంగా జ్ఞాపకం చేసే ఉపనిషత్తులను, స్మృతులను, ప్రకరణ గ్రంథాలను ఆశ్రయించి జీవి లేక మనిషిని అనుకునే బ్రహ్మము తన మరుపును నాశనం చేసుకుని నిత్యమైన తన బ్రహ్మానంద స్థితిలో వుండటానికి తీవ్ర ప్రయత్నాన్ని చేయుగాక.

ఓం తత్ సత్

సద్గురు సర్వసేవ ట్రస్టుకు ఈ క్రిందివారు పైకం పంపినారు

1. పాకనాటి ప్రమీలాదేవిగారు (హైద్రాబాద్) - రూ. 30,000/-
2. అత్యం వెంకటాచలం గారు (పెనుగొండ,ప.గో.జి.)-రూ. 20,000/-
3. కంచర్ల ద్రౌపదమ్మ గారు (నేరేడు గొమ్ము) - రూ. 20,000/-
4. బి.సురేష్‌బాబు గారు (కొండూరు, సూళ్ళూరుపేట) - రూ. 20,000/

దానిలో గల అసంఖ్యాక వస్తుజాలంతో చిరకాలము సంతోషించాలని కోరికలను పెంచుకుంటున్నాడు. వాటి నిమిత్తంగానే కామక్రోధాది సకల వికారాలను పొందిన వాడిలాగా భ్రమిస్తూ, తనకు ఎదురైన విఘ్నాలకూ దుఃఖాలకు పరిష్కారాలను వెతుకుతూ, సంసారమన్నది వున్నదనుకుని దాన్ని దాటడానికి నిర్విరామప్రయాసను పడుతున్నాడు.

ఐతే బ్రహ్మానికి మరుపు అనే దోషమున్నదా అని సంశయము కలగవచ్చును. "సర్వస్య చాహం హృదిసన్నివిష్టో మత్తః స్మృతిః జ్ఞానమపోహనం చ" అని శ్రీ మద్భగవద్గీత, పురుషోత్తమ ప్రాప్తి యోగంలోని శ్లోక భాగాన్ని అనుసరించి బ్రహ్మమే మరుపు అనే దాన్ని కల్పించాడు అని తెలుస్తున్నది. తను మరుపును ఆశ్రయించినందుచేత జీవత్వము ప్రాప్తించిన వాడి లాగా ప్రవర్తిస్తున్నాడు.

కాబట్టి జీవరూపములో గల బ్రహ్మము, తమ యథార్థ స్వరూపంలో గల బ్రహ్మస్వరూపులను, బ్రహ్మ తత్త్వాన్ని పూర్ణంగా జ్ఞాపకం చేసే ఉపనిషత్తులను, స్మృతులను, ప్రకరణ గ్రంథాలను ఆశ్రయించి జీవి లేక మనిషిని అనుకునే బ్రహ్మము తన మరుపును నాశనం చేసుకుని నిత్యమైన తన బ్రహ్మానంద స్థితిలో వుండటానికి తీవ్ర ప్రయత్నాన్ని చేయుగాక.

ఓం తత్ సత్

సద్గురు సర్వసేవ ట్రస్టుకు ఈ క్రిందివారు పైకం పంపినారు

1. పాకనాటి ప్రమీలాదేవిగారు (హైద్రాబాద్) - రూ. 30,000/-
2. అత్యం వెంకటాచలం గారు (పెనుగొండ,ప.గో.జి.)-రూ. 20,000/-
3. కంచర్ల ద్రౌపదమ్మ గారు (నేరేడు గొమ్ము) - రూ. 20,000/-
4. బి.సురేష్‌బాబు గారు (కొండూరు, సూళ్ళూరుపేట) - రూ. 20,000/

మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ

- డా॥ నముద్రాల లక్ష్మణయ్య, (తిరుపతి)

ఒక కవయిత్రిగానే కాక వేదాంత విద్యానిధిగా గూడ ప్రసిద్ధి కెక్కిన మహిళామణి మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ. కలియుగ వైకుంఠంగా వినుతి జెందిన తిరుమల దివ్యక్షేత్రంలో తపస్సుగావించి భగవదనుగ్రహానికి పాత్రులైన వారిలో అగ్రగణ్యురాలు ఈ సాధ్వీమణి. అన్నమాచార్యులు, హాథీరాంబాలాజీ, తరిగొండ వెంగమాంబ, సద్గురు మలయాళస్వామి మున్నగు మహనీయ చరిత్రులలో గణన కెక్కిన ఈ నారీశిరోమణి సంస్మరణం అనల్పమైన సుకృతానికి హేతువనుటలో సందేహం లేదు.

అన్నమయ్య వలెనే ఈ కవయిత్రి గూడ విస్తృతమైన వేదాంత సారస్వతాన్ని సృష్టించింది. ఆమె మొత్తం పదునెనిమిది గ్రంథాలు రచించిందనీ, అందులో కొన్ని లుప్తమైపోయాయనీ పరిశోధకుల అభిప్రాయం.

ఆమె రచనలు నానా ప్రక్రియలకు చెంది వున్నాయి. అందులో వేంకటాచల మాహాత్మ్యం అన్న ఆరు ఆశ్వాసాల ప్రబంధం అతి విశిష్ట మైనది. ఇందులో కలియుగ ప్రత్యక్షదైవం, అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడూ అయిన శ్రీ వేంకటేశ్వరస్వామి అవతార చరిత్ర పరమ రమణీయమైన రచనలో నిబద్ధమయింది. ఆ తరువాత చెప్పుకోదగిన గ్రంథం వాసిష్ఠరామాయణం (యోగ వాసిష్ఠం). ఆమె రచించిన యక్షగాన కృతులలో సైతం సందర్భానుగుణంగా వేదాంత తత్త్వం గోచరిస్తుంది.

సాహిత్యంలో వేదాంతతత్త్వం మిక్కిలి ప్రాముఖ్యం కలిగి యున్నది. ఈ తత్త్వం వేంగమాంబ రచనలలో పుష్కలంగా నెలకొని యున్నది. ఆమె మహాభక్తి సంపన్నురాలు. 'భక్త్యా జ్ఞానం ప్రజాయతే' అన్నట్లు భక్తి పరాకాష్ఠకు వస్తే జ్ఞానంగా మారుతుంది. ఈ భక్తి జ్ఞానాల సమన్వయం వేంగమాంబ కృతులలో పరిపూర్ణమై యున్నది.

ఆమె బాల్యంలోనే వైధవ్యం పొందింది. సాంసారిక ప్రవృత్తికి దూరమై ఆధ్యాత్మిక మార్గంలో పయనించింది. మదనపల్లెలోని గురువు శ్రీ సుబ్రహ్మణ్యస్వామి వద్ద వేదాంత తత్త్వాన్ని గ్రహించింది. ఇతర కవులు స్మరించని అన్నమాచార్యుల వారిని పేర్కొన్నది. ఇందువల్ల ఈమెకు అన్నమయ్య పదసారస్వతంతో పరిచయం కలదని తెలియవస్తున్నది.

తిరుమల గోగర్భ గుహలో ద్వాదశ సంవత్సరాలు తపస్సు చేసి భగవత్సాక్షాత్కారం పొందిన మహర్షి సద్గురు శ్రీ మలయాళస్వాములవారు తాము రచించిన 'శుష్క వేదాంత తమోభాస్కరము' 'బాలయోగిని' మున్నగు గ్రంథాలలో శ్రీ వేంగమాంబను పలుమార్లు స్మరించియున్నారు. ఆధ్యాత్మిక మార్గంలో పయనించదలచిన స్త్రీలు వేంగమాంబను ఆదర్శంగా గ్రహించాలని ప్రబోధించి యున్నారు.

వేంగమాంబ భక్తి వల్ల తృప్తిపడక జ్ఞానాన్ని ప్రసాదించవలసిందిగా శ్రీ వేంకటేశ్వరస్వామిని కోరినట్లు, భక్తివల్లనే ఆ భక్తాగ్రగణ్యురాలు జ్ఞానం పొందినట్లూ శ్రీమలయాళ సద్గురు స్వామి తెలిపి యున్నారు.

తత్త్వ వేత్తలు కర్తృత్వమును తమపై మోపుకొనరు. "అహంకార విమూఢాత్మా కర్తాఽహమితి మన్యతే " అని గీతాచార్యుడు పేర్కొన్నట్లు అహంకార పరిపూర్ణులే తామే కర్తలమని విర్రవీగుతారు. పోతన భాగవత రచనా కర్తృత్వమును తనపై వేసికోలేదు. "పలికించెడువాడు రామభద్రుండట" అని చెప్పుకొన్నాడు. అన్నమయ్య గూడ -

"నా నాలికపై నుండి - నానా సంకీర్తనలు

పూని నాచే నిన్నిట్లు - పొగడించితివి" అని చెప్పి తాను

సంకీర్తనలు పాడడానికి భగవానుడే కర్తయని చెప్పినాడు. అదే రీతిగా మాతృశ్రీ తరిగొండ వేంగమాంబ గూడ శ్రీనారసింహదేవుడానతిచ్చినట్లు తాను పలుకుతున్నాననీ, అందులో తన సామర్థ్యమేమీ లేదనీ వక్కాణించింది.

" చేరి తరిగొండపురనారసింహ దేవు

దానతిచ్చిన రీతిగ నేనిమిత్త

మాత్రమై పల్కుదున్ స్వసామర్థ్యమిప్పు

దరసి చూచిన గాని నాయందు లేదు."(వేంకటాచల మాహాత్మ్యము 1-21)

వేదాంత తత్త్వాన్ని గురువు నుండి శిష్యుడు గ్రహించాలి. 'గురువు' అనే శబ్దానికి 'అజ్ఞానాంధకారాన్ని తొలగించేవాడు' అని అర్థం. వేంగమాంబ సిద్ధాంత మాత్రంగానే కాక వేదాంతాన్ని తన జీవితంలో ప్రయోగాత్మకంగా కూడా అనుష్ఠించింది.

"వేదాంత వేదియైన సద్గురుని - పాదపద్మములజెంది

ఆ దయానిధి కరుణచే -సద్బోధమందవలె నారాయణా !

ఏవిద్యకైన గురువు లేకున్న - ఆ విద్య పట్టువడదు

కావుననుఅభ్యాసికి గురుశిక్ష-కావలెను నారాయణా !" (నారాయణశతకం)

అని నారాయణ శతకం చెబుతున్నది. ఈ శతకాన్ని శ్రీ వేంగమాంబయే రచించిందని కొందరు అభిజ్ఞుల అభిప్రాయం.

జరాయుజములు, అండజములు, స్వేదజములు, ఉద్భిజ్జములు - అని ప్రాణులు నాల్గు విధాలుగా ఉన్నాయి. అందులో మానవుడు జరాయుజాలలో అంతరిస్తాడు. అతడు జీవకోటిలో శ్రేష్ఠుడని చెప్పబడ్డాడు. 'జంతూనాం నరజన్మ దుర్లభం' అని శ్రీశంకర భగవత్పాదుల మాట.

అందుచేత మనుజుడు వేదాంత విజ్ఞానంతో తన జీవితాన్ని సఫలం చేసుకోవాలి.

ఆత్మజ్ఞానం కల్గిన పిదప పాపమంటదనీ, అతడు ఏమి చేసినా ఫరవాలేదనీ శుష్క వేదాంతులు చెప్పేమాట. ఈ అభిప్రాయాన్ని శ్రీమలయాళస్వాములవారు తమ 'శుష్క వేదాంత తమోభాస్కరంలో' నిశితంగా ఖండించారు.

వేంగమాంబ గూడ సద్గురుని వద్ద శిష్యత్వం వహించి జ్ఞానియైన పిమ్మట పాపకార్యాలు చేయరాదని శ్రీవేంకటాచల మాహాత్మ్యంలో నిశ్చప్రచంగా చెప్పింది.

ఎన్ని పాపములొనరించియున్నగాని

సద్గురుని జేరి శరణన్న సమయమందె,

భూరిదురితము నశియించి పోవు, గురుని

శిష్యుడై పాపమావల జేయరాదు (3-71)

ఈ ప్రబోధం మిక్కిలి ముఖ్యమైనది. తెలియక చేసిన తప్పులను గురువు తొలగిస్తాడు. తెలిసి చేసిన తప్పులనాయన తొలగించలేడు. పైగా ఆ పాపాలు గురునికే అన్వయిస్తాయి - అని గూడ ఆమె హెచ్చరించింది. (సశేషం)

" చక్కగా సాగు చేయబడ్డ నేలలో విత్తనాలు సులువుగా అంకురించినట్లు నిష్కపట చిత్తుడి మృదుల హృదయంలో భక్తి బీజాలు చక్కగా నాటుకొని ఫలవంతమవుతాయి.

ఆధ్యాత్మిక మార్గంలో పురోగమించాలనుకొనే సాధకులు భగవద్ధ్యానశీలురైన మహాత్ములు' భగవత్సాక్షాత్కారం పొందిన మహనీయుల మాటలను విశ్వసించాలి. - శ్రీరామకృష్ణ పరమహంస

శ్రీకృష్ణ లీలలు - ఇన్ద్ర గర్వభంగము

- శ్రీ విద్యా ప్రకాశానందగిరి స్వాములవారు

బృందావనములో ప్రతి సంవత్సరము గోపాలురందరు కలసి ఇంద్రయజ్ఞమును చేయుదురు. ఇట్లు ఏడాదికొకసారి నిర్ణీత సమయంలో బృందావనంలో ఇంద్రయజ్ఞం చేయుట అనాదిగా జరుగుతూన్నది. దీనిచే ఇంద్రునకు గర్వమేర్పడినది. ఇప్పుడున్ను అదే ప్రకారం ఇంద్రయజ్ఞానికి గోపాలురందరు కలసి ఏర్పాట్లు చేయుచుండిరి. దానిని చూచిన శ్రీకృష్ణుడు ఇన్ద్రుని దర్పమును అణచదలచినవాడై తండ్రియగు నందునితోను, ఇతర గోపాలురతోను (ఆ ఇన్ద్ర యజ్ఞానికి బదులు) ఆ యజ్ఞసామగ్రితో గోవులను, బ్రహ్మనిష్ఠులను, పర్వతరాజమును (గోవర్ధనగిరిని) పూజించుట ఉత్తమమని నచ్చచెప్పగా వారందరును అట్లే (గోవర్ధనకి యజ్ఞమును) కావించిరి.

ఇంద్రయజ్ఞము విరమింప బడుటచే ఇంద్రుడు కృద్ధుడై వ్రజ దేశమును వర్షపాతముచే పీడించునట్లు సారివర్తక మేఘగణముల కాజ్ఞ యొసంగెను. ఇంద్రుని ఆజ్ఞను పురస్కరించుకొని మేఘము బ్రహ్మాండమైన వర్షమును కురిపించగా వ్రజవాసులు తమ రక్షణకొఱకై శ్రీకృష్ణుని ప్రార్థించిరి. అపుడు శ్రీకృష్ణుడు తనలో ఇట్లు చింతన చేసెను.

గోపాయే 'తస్మాన్మచ్ఛరణం గోష్ఠం మన్నాథం మత్పరిగ్రహమ్ । (భాగవతం)

స్వాత్మయోగేన సో ఽ యం మే వ్రత ఆహితః ॥ (భాగవతం దశమస్కంధం)

ఆ వ్రజభూమియంతయు నన్ను ఆశ్రయించుకొని యున్నది. నేనే దీని రక్షకుడను. కావున ఇపుడు నేను నా యోగమాయచే దీనిని రక్షించెదను. సజ్జనులను రక్షించుట నా వ్రతము గదా! ఇపుడు దానిని పాలించు అవసరమేర్పడినది.

ఈ ప్రకారముగా ఆలోచించి శ్రీకృష్ణుడు గోవర్ధన పర్వతమును

తన చేతితో పైకెత్తి వ్రజవాసులందరిని దాని క్రిందకు గోవులతో సహా వచ్చి తలదాచుకొనునట్లు చెప్పి వారి నాహ్వానించెను. వారందరు అట్లే వచ్చి గోవర్ధన గిరిక్రింద తలదాచుకొనిరి. ఈ ప్రకారంగా ఏడు దినములు శ్రీకృష్ణుడా పర్వతరాజమును అట్లే ఎత్తి పట్టుకొని యుండ ఇంద్రుడు శ్రీకృష్ణుని యోగమాయా ప్రభావమునకు అచ్చెరువొంది తన సంకల్పము నెరవేరనందున వర్షమును విరమింపజేసెను. అపుడు గోకులవాసులు వారి వారి ఇండ్లకు వెడలగా శ్రీకృష్ణుడా పర్వతమును దించి యథాస్థాన మందుంచెను. భగవానుని ఈ అలౌకిక క్రియచే సర్వులకు ఆశ్చర్యము, ఆనందము కలిగినది. అపుడు శ్రీకృష్ణుని వయస్సు ఏడు సంవత్సరములు.

శ్రీకృష్ణుని ఈ లీలచే ఇంద్రుని గర్వము అణగగా అపుడాతడు (ఇన్ద్రుడు) శ్రీకృష్ణుని యిట్లు స్తుతించెను.

" నమస్తుభ్యం భగవతే పురుషాయ మహాత్మనే ।

వాసుదేవాయ కృష్ణాయ సాత్వతాం పతయే నమః ॥ "

ఓ భగవంతుడా! మీకు నమస్కరిస్తున్నాను. మీరు సర్వాంతర్యామియగు పురుషోత్తముడవు. సర్వాత్మయగు వాసుదేవుడవు. యదువంశీయులకు ఏకైక ప్రభువుడవు. భక్తవత్సలుడవు. సర్వత్ర చిత్తమును ఆకర్షించువానివి. కృష్ణా ! అట్టి మీకు నేను మరల మరల నమస్కరించుచున్నాను. ఇట్లు ఇన్ద్రుడు అనేక విధాల శ్రీకృష్ణుని స్తుతించెను. ఇన్ద్రుని ఈ వాక్యములను విని భగవానుడిట్లు చెప్పెను -

మామేశ్వర్య శ్రీమదాన్థో దణ్డపాణిం న పశ్యతి ।

తం భ్రంశయామి సంపద్భ్యో యస్య చేచ్ఛామ్యనుగ్రహమ్ ॥

ఎవరు ఐశ్వర్యధన సంపత్తుల మదముచే అంధుడగునో. అతడు కాలరూపుడైన పరమేశ్వరుడగు నేను చేతియందు దండమును తీసికొని అతని శిరస్సుపైనున్నట్లు గ్రహించుట లేదు. నేను ఎవరిని

అనుగ్రహింపదలంతునో అతనిని ఐశ్వర్య రహితునిగ చేయుదును. ఓ ఇంద్ర! ఇక నీవు అమరావతికి వెళ్ళుము. గర్వమును వదలి వేయుము. సదా నా సాన్నిధ్యమును అనుభవించుము. ఇంద్రుడు దేవర్షులతో కూడా ఆకాశగంగతో శ్రీకృష్ణునకు అభిషేకం చేసెను.

మీ జీవితం స్వర్గం కావాలా ?

- శ్రీ స్వామి రామతీర్థ

మానవులలో భవ్యమైన పరమాత్మజ్యోతి ఉన్నది. క్షుద్రమైన దేహమూ ఉన్నది. మానవుడు దేహస్థానంలో దేవుని (పరమాత్మను), దేవుని స్థానంలో దేహాన్ని వుంచాడు. బండికి ముందు గుఱ్ఱాన్ని వుంచడానికి బదులు గుఱ్ఱానికి ముందు బండిని వుంచాడు. అందుచేతనే ఈ ప్రపంచాన్నొక నరకంగా అనుభవిస్తున్నాడు. మీరు దేనినీ నాశనం చేయనవసరం లేదు. మీ వాంఛాశక్తిని, మీ స్వార్థభావనాశక్తిని, మీ క్రోధ ప్రకృతిని, మీ పాప స్వభావమును మీరు సక్రమస్థానంలో పెట్టవచ్చు. ఆ విధంగా నరకాన్ని స్వర్గంగా మార్చవచ్చు.

వేదాన్తం సమస్త ప్రాపంచిక దుఃఖనివృత్తికి ఒక్కటే మార్గాన్ని చెబుతూంది. ఏడుపు ముఖాలతో, ఏడుపు కళ్ళతో పరిస్థితులు చక్కబడవు. సమస్త పాప నివృత్తికి, సమస్త వ్యసన విముక్తికి ఏకైక మార్గం ఆత్మజ్ఞానం. స్వస్వరూపసత్యాత్మజ్ఞానం. మిమ్ములను ఆకర్షిస్తున్న, మిమ్ములను బంధిస్తున్న ఈ మాయాభ్రాంతులకు మీరు అతీతులు కండి. మీరు పశు వికారాలను జయించవలెను. కాన మీరు ఆత్మజ్ఞానులు కాగానే, బ్రహ్మజ్ఞానులు కాగానే సమస్త పశువాసనలకు అతీతులవుతారు. సంపూర్ణ ముక్తి స్వరూపులై ప్రకాశిస్తారు. పరిపూర్ణానందమయులై వెలుగొందుతారు. ఇదే స్వర్గజీవనం.

వినదగు నెవ్వరు చెప్పిన.....

- ఆచార్య కె. సర్వోత్తమరావు (తిరుపతి)

జగత్తు రెండు రకాలు. లౌకిక జగత్తు. ఆధ్యాత్మిక జగత్తు. లౌకిక జగత్తులో అంతరాలెన్నో . కాని ఆధ్యాత్మిక జగత్తు అలాంటిది కాదు. 'జ్ఞానిగళిగె కులవిల్ల' జ్ఞానులకు కులం లేదు అన్నారు పురందరదాసులు. 'సత్యం సమ్యగవేక్షణమ్' అని ఆర్యోక్తి. సత్యభాషణానికి భయపడనవసరం లేదు. ఏ కులజుడయినా సత్య ప్రకటనకు వెనకడుగు వేయనవసరం లేదు. ఈ ఉద్దేశ్యంతోనే భారతాది గ్రంథాలలో విభిన్న కులజులు కూడా అగ్రవర్ణులకు సత్యం బోధించిన కథాంశాలెన్నో ఉన్నాయి. ఆ సత్య ప్రకటనకు అగ్రకులజులు సంతోషించి ప్రశంసించిన వృత్తాంతాలెన్నో వున్నాయి. వాటిలో తులాధారుని వృత్తాంతం ఒకటి. ఈ వృత్తాంతం మహాభారతం శాంతిపర్వంలో ఉంది.

తుల అంటే త్రాసు. త్రాసు పట్టినవాడు తులాధారుడు. పేరుబట్టే అతడు వైశ్యకులజుడు. వైశ్యులలో చాలమంది వ్యాపార నిమగ్నులే అని అపప్రథవుంది. ఆధునిక యుగంలో కూడా భగవద్గీతను వాడవాడల ప్రచారం చేసిన శ్రీ విద్యాప్రకాశానందగిరి స్వాములవారు పూర్వాశ్రమంలో వైశ్యకులజులే. వారిది అగాధ పాండిత్యం. వారి సంకల్పం బలీయం. వారి శిష్యగణం అపారం.

సదాచార రూపమయిన ధర్మాన్ని వివరించే వృత్తాంతమే తులాభార వృత్తాంతం. ఈ వృత్తాంతంలో జాజలి శ్రోత. తులాధరుడు వక్త.

జాజలి ఒక ముని. కదలిక లేకుండా తపః స్థితిలో ఆసీనుడై ఉన్నాడు. పిచ్చుకలు అతని తలపై గూళ్ళు నిర్మించాయి. గుడ్లు కూడా పెట్టాయి. చివరకు అవి పిల్లలయ్యాయి. పెద్దయ్యాక అవి కలిసి ఆహార నిమిత్తం వెళుతూ అతని తలమీదిలోనే వాసం చేస్తుంటే జాజలి ఆశ్చర్యపోయాడు. వాటిని తరిమేయలేదు. తన నియమానికి తానే

మెచ్చుకొన్నాడు. నా అంతటి ధర్మనిష్ఠుడు ఎవరయినా ఉన్నాడా అని అన్నాడు. అపుడు ఆకాశవాణి 'మౌని అయిన నీవు ఇలా మాట్లాడడమేమిటని' ఆకాశవాణి అన్నది. నీ కంటె ఉన్నతుడు తులాయుధుడున్నాడని చెప్పింది. తులాధారుడు అతని పేరంది. అతని నివాసం కాశి అంది. అపుడు జాజలి కుతూహలంతో తులాదురుని కలుసుకోవడానికి కాశీకి పయనం చేశాడు. సామాన్యుడయిన తులాధారుణ్ణి చూచి ఆశ్చర్యపడ్డాడు. తులాధారుడు జాజలిని సత్కరించాడు. జాజలితో నీవు మనోవికారం లేకుండా ఎలా ఉండగలుగు తున్నావని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నతో జాజలి విస్తుపోయాడు. తన సంగతీ ఇతనికి ఎలా తెలిసిందని ఆశ్చర్యపడ్డాడు. వ్యాపార వృత్తిలోని నీకు ఎక్కడో వ్యక్తి అయిన నా సంగతి ఎలా తెలిసిందని కుతూహలంతో ప్రశ్నించాడు. అందుకు సమాధానంగా మహాత్మా! నేను వ్యాపారాలు చేస్తుంటాను. వ్యాపారం వంచక లక్షణం. అయినా నేను క్రయవిక్రయాలలో జాగ్రత్తగా ఉంటాను. ఎక్కువ లాభాన్ని కోరను. నా దృష్టిలో మట్టి, బంగారం రెండూ ఒకటే. నాకు నిందాస్తుతులు సమానమే. నేను సత్యనిష్ఠుని. సత్యమనే యాగానికి అభయమే రక్షణ. నాకు మమకారం లేదు. రాగద్వేషాలు లేవు. ఉపకారం చేసినా ఆ తలంపు నాలో లేదు. ఇది సత్యమన్నాడు. అంతే కాదు లోకమంతా నాకు చిత్రంలోని బొమ్మమాత్రమే. ఆ కారణం వలన నా మనసు, నళినీ దళగతి జలమతి తరళం'గా ఉంటుంది.

ఇవన్నీ విని జాజలి నివ్వెఱపోయాడు. అయినా కుతూహలంతో 'తులాధారా! నీవు వ్యాపారాల గురించి చెప్పావు గాని జపతపాదులు, యజ్ఞాలు మొదలయిన ధర్మకార్యాల గురించి చెప్పలేదేమి. సత్పురుషులు వీటి గురించి పదేపదే చెబుతుంటారు కదా' అని ప్రశ్నించాడు.

'ఓహో' ఇదా నీ సందేహం. నీవన్నది నిజమే. కాని నా దృష్టిలో ఇవన్నీ కోరికలను పెంచేవి. ప్రయోజనకారులు కానేకావు. అంతేకాదు సుమా. వీటిలో లోభితనం కనిపిస్తుంది. ఆ కారణం వలన దేవతలు వీటిని మేచ్చుకోరు. ఒకవేళ ఇదే నిజమయితే జీవి ఇహానికి పరానికి ఎపుడూ ప్రయాణాలు చేస్తుండాలి. ఈ త్రిప్పట వలన ప్రయోజనం

శూన్యమన్నారు. సత్యమే యజ్ఞం. సత్యపాలన ఒకటే సర్వశ్రేష్ఠం. సత్య పాలన వలన కలిగే తృప్తికి సాటి ఏదీ లేదు. దేవతా తృప్తి సత్యపాలన వల్లే సాధ్యం. సత్యపాలన వల్ల తిరుగులేని ఆనందమన్నాడు.

ఇవన్నీ విన్నాక తులాధారుడు కుతూహలం అణచుకోలేక ' అయ్యా, నీవు కర్మనిష్ఠుడివి. కర్మను వదలిపెట్టవచ్చు గదా అని ప్రశ్నించాడు. ఈ ప్రశ్నకు సమాధానంగా

నగము లెల్ల బుణ్యనగములు

నదులు వినుము భూసురాగ్ర

గణ్య ! అకలుషం బకర్దమంబన జాలు

ఆత్మతీర్థ మెఱుగు నకలుషునకు ' అన్నాడు. ఆత్మతీర్థం తెలిసిన వానికి కొండలన్నీ పుణ్యనగాలే. అలాగే నదులు కల్మషరహితాలు. పైగా బురద లేనివి. నా పని అని నేను చేయడమే నా స్వభావం. ఇందువల్ల కర్మపూజ్యత కదా !

జాజలి ! ఒక విషయం చెబుతాను విను. నీ మనోనిగ్రహం గొప్పదే. కాని ఏనాడయినా నీ తల మీది పక్షి గూళ్ళలోని పక్షులను లాలించావా ! బుజ్జగించావా ! లేదా నీకు కర్మపూజ్యత లేదన్నాడు.

జాజలి వెంటనే తలమీది పక్షులను పిలిచాడు. అవి చేతిమీద వాలలేదు. ఆకాశంలో సంచారం చేస్తూ ఓ మునివర ! మేము ఎవరమో కాము. ధర్మదేవత పంపగా వచ్చాం, నిన్ను పరీక్షించాలని. నీకు మాత్సర్యం ఉంది. ఈర్ష్య ఉంది. కలక ఉంది. కలహం కూడా లేకపోలేదు. ఇవన్నీ దుర్గుణాలు, వీటివల్ల హింస. నీవు మునివృత్తిలో ఉన్నవాడివి. ఇవన్నీ నీలో ఉండదగినవి కావు. ఈ దోషాలు తొలగించుకో. ఈ దుర్గుణం సత్యధర్మాన్ని నశింప చేస్తుంది. ఆ కారణంగా నేర్పరి నిర్మలమయిన శ్రద్ధతో వీటిని తొలగించుకొంటాడు. శ్రద్ధావాన్ లభతే జ్ఞానమ్. చిత్తశుద్ధి మాత్రమే శ్రద్ధారూపం. తత్వజ్ఞులు శ్రద్ధను పురుష స్వరూపిణిగా

భావించి అనుసరిస్తారన్నారు. ఆ ధర్మదేవత పరీక్షకులు. అంతేకాదు శ్రద్ధ జీవాత్మ యొక్క ప్రసన్నతా గుణం అన్నారు.

తులాధారుడు తదనంతరం జాజలికి బ్రహ్మగీతలను తెలియజేశాడు.

దేవతలు 'యాగం చేసే వేళ శ్రద్ధ కలవానిని మెచ్చుకొంటారు. చేసేవారి శుచి అశుచులను పట్టించుకోరు. శుచి ఉన్నా శ్రద్ధ లేని వారిని సమానంగా చూడడంలోనే సమానత్వమన్నారు. అంటే శౌచం లేని దోషాన్ని శ్రద్ధ తొలగిస్తుందని భావం. శ్రద్ధ కలవాని అన్నం సర్వత్రా గ్రహించదగింది.

వడ్డీవ్యాపారం చేస్తూ దానాదులు చేసేవాడిని, ఎవరికీ ఇవ్వని లోభిగా ఉన్న వేదాభ్యాసపరుణ్ణి కూడా సమానంగా చూడమన్నారు. వీరిద్దరిలో యజ్ఞకర్మతో దానం చేసేవాడు సర్వశ్రేష్ఠుడు. నీవు శ్రద్ధతో పవిత్రుడవుకమ్ము. శ్రద్ధావంతుడయిన మానవుడు పాము కుబుసాన్ని వదలిపెట్టిన విధంగా పాపవర్జితుడవుతాడు. అనగానే జాజలి తేరుకొన్నాడు. మరల తులాధారుని ప్రశంసిస్తూ

'మునుల వలన c దత్త్వం బే
వినకుండుట c జేసి యిట్టి విధము గలిగె నా
కనఘా ! నీ వాక్యంబుల

మనంబు దెలివొందె శాంతి మరగెదనింకన్, అని అంటూ ఇకపై శాంతిమార్గాన నడుస్తానని భరోసా చెప్పి జాజలి కదలివెళ్ళాడు. తులాధారుడు ఇహంలోనూ, పరలోకంలోను మహోన్నత స్థితి పొందాడు.

తులాధారుడు వైశ్యుడు. జాజలి బ్రాహ్మణుడు. కాని వైశ్యుడయిన తులాధారుని దగ్గరికి వెళ్ళాడు. తన సందేహాలు తీర్చుకొన్నాడు. చివరకు జ్ఞానవంతుడయ్యాడు. తనలోని లోపమేమిటో గ్రహించి శ్రద్ధావంతుడయ్యాడు.

కులాన్ని చూడకు, తత్త్వశీలిని గుర్తించి ఆత్మవిమర్శతో సుపథంలో నడవమనడమే ఈ వృత్తాంత సారం.

శ్రీ మదాంధ్ర భాగవతం - తృతీయ స్కంధం

- ఆచార్య ఆక్కంపూడి మునిరత్నం (తిరుపతి)

(గత సంచిక తరువాయి)

పూర్వం ప్రళయకాలంలో ప్రపంచమంతా జలమయమైపోయింది. శ్రీమన్నారాయణుడు ఆదిశేషుణ్ని పాన్పుగా చేసుకొని సముద్రంలో శయనించాడు. అగ్నిని తనలో దాచుకొన్న కట్టెలాగా చైతన్యాన్ని తనలో దాచుకొని విష్ణువు కపటనిద్ర నటించాడు. ఈవిధంగా యోగమాయకు కూడా దూరంగా ఉంటూ వెయ్యి యుగాలు గడిపాడు. తరువాత తన కడుపులోనే ఉన్న లోకాలను మళ్ళీ పుట్టించాలనుకున్నాడు. దానికవసరమైన రజోగుణాన్ని మొదట పుట్టించాడు. ఆ రజోగుణం వల్ల నారాయణుడి నాభి నుంచి మొగ్గతోబాటే ఒక తామరతూడు పుట్టింది. విష్ణువు ఆ తామర మొగ్గను వికసింపజేశాడు. ఆ కమలంలో తన అంశను ప్రవేశపెట్టాడు. అప్పుడు ఆ అంబుజం నుంచి అజుడు ఆవిర్భవించాడు. ఆయనకు నాలుగు ముఖాలు.

బ్రహ్మ పద్మం పైభాగానికి వచ్చి నలువైపులా పరికించాడు. అంతా జలమయమే. గాలులు వీస్తున్నాయి. అలలు లేస్తున్నాయి. లోకాలు స్పష్టాస్పష్టంగా మనసుకు గోచరిస్తున్నాయి. బ్రహ్మకేమీ అంతుపట్టలేదు. మనసులో అలజడి మొదలైంది. తాను ఉన్న పద్మానికి కిందగల నాళం ఎక్కడ మొదలవుతుందో తెలుసుకోవాలని బ్రహ్మకనిపించింది. వెంటనే నాళం వెంట కిందికి వెళ్ళాడు. ఆ నీటిలో వెయ్యి సంవత్సరాలు వెదికాడు. తామరతూడు మూలం కనిపించలేదు. బెదిరిపోయాడు. చేసేది లేక మళ్ళీ తామరపువ్వు పైకే వచ్చాడు. బ్రహ్మదేవుడు మళ్ళీ తామరపుష్పం మీద కూర్చొని అష్టాంగ యోగాన్ని ప్రారంభించాడు. గాలిని బంధించాడు.

ఏకాగ్రమనస్కుడై వంద సంవత్సరాలు తపస్సు చేశాడు. విజ్ఞానం వికసించింది. అయినప్పటికీ హరిని దర్శించలేకపోయాడు. తుదకు దృష్టిని హృదయంలో నిలిపి తదేకంగా ధ్యానించాడు. హృదయంలోని హరి అతడికి దృగ్గోచరుడయ్యాడు. అతడే తన పుట్టుకకు కారణమని బ్రహ్మకర్థమైంది.

ఆ విష్ణుదేవుడు ఆదిశేషుణ్ణి పాన్పుగా చేసుకొని ఆ మహార్ణవం మధ్య అలరారుతున్నాడు. చక్రాది దివ్యాయుధాలను ధరించి ఉన్నాడు. ఆ స్వామి దేహం దేదీప్యమానంగా ప్రకాశిస్తూ ఉంది. అనేక బాహువులతో, అనేక ఆభరణాలతో మూలమేదో తెలుసుకోలేని విధంగా ఆయన మూర్తి దీపిస్తూ ఉంది. అలాంటి స్వామిని నలువ తిలకించి పులకించాడు. ఆయన బొడ్డు నుంచి పుట్టిన తామరను గమనించాడు. నీటిని, నిప్పును, నింగినీ, మహాజగత్తును సృష్టించాలనే ఆయన సంకల్పాన్ని కూడా అంబుజోద్భవుడు పసిగట్టాడు. తక్కినదేదీ ఆయనకు గోచరించలేదు. సృష్టి కార్యానికి బీజప్రాయమైన రజోగుణం బ్రహ్మలో తలెత్తింది. సృష్టికి సంసిద్ధుడయ్యాడు. తన మనసును విష్ణువులో నిలిపాడు. ప్రగాఢ భక్తితో ప్రస్తుతించాడు.

విష్ణు దేవా ! మాయాగుణ సంపర్కం వల్లనే ఈ సృష్టి ఏర్పడింది. నీ స్వరూపాన్ని నిరూపించడం నా వంటి దేహధారులకు సాధ్యం కాదు. నీ స్వరూపమే సత్యం, తెలియదగింది కూడా అదే. నీ సాక్షాత్కారం వల్ల నా వివేకం వికసించింది. నీ ఆకారమే నా అజ్ఞానాంధకారాన్ని అంతం చేసింది. మాకు శుభాలను కలిగించే నిమిత్తం ఈ దివ్యరూపంతో నువ్విలా దర్శనమిచ్చావు. నిన్ను ఆశ్రయిస్తే మోక్షం కలుగుతుంది. జీవుడు మాయ కల్పించే భ్రమలలో కీలుబొమ్మగా మసలుకొంటాడు. దేహం కంటే ఆత్మ

వేరని తెలుసుకోలేనంతవరకు సంసారం దాటలేడు. పుణ్యాత్ముల చెవులగుండా మహావిష్ణువు అయిన నువ్వు వారి హృదయాల్లో ప్రవేశిస్తావు. భక్తితో పరిఢవిల్లేవారి హృదయపీఠం మీద అధివసిస్తావు. యోగులు భావించే రూపాలతోను సంభావించే సద్గుణాలతోను ప్రకాశిస్తావు. ఆ విధంగానే వారి నాదుకుంటావు. నిష్కాములను అనుగ్రహించే విధంగా నిలింపులను కూడా అనుగ్రహించవు. జీవకారుణ్యం సజ్జనులకు సులభం. దుర్జనులకు దుర్లభం. అటువంటి జీవకారుణ్యం ద్వారా మాత్రమే ప్రాణులు నిన్ను వీక్షింపగలుగుతారు. సమస్త వ్యాపార సమర్పణంగా సర్వేశ్వర సంలగ్న స్వాంతంతో ఆరాధించే భక్తుణ్ణి నువ్వు ఆదరించి ఆదుకుంటావు' దాశరథీ! వాసుదేవా! అని నీ దివ్య నామాలను మానవులు తమ తుదిగడియల్లో స్మరించి పాపాలను సైతం పోగొట్టుకుంటారు. నీవు ఏ విధమైన విజ్ఞానబలంతో ఈ సమస్త లోకాలను సృష్టిస్తున్నావో నాకు అటువంటి ఉత్తమ జ్ఞానాన్ని ప్రసాదించు. సృష్టించాలనే కోరిక నాలో ఎక్కువగానే ఉంది. దానికి కావలసిన నైపుణ్యాన్ని నాకు అనుగ్రహించు. కర్మల ఒడుదొడుకుల వల్ల కలిగే పాపం నన్ను అంటకుండా ఉండే ఉపాయం ఏమిటో తెలియజెయ్యి. నన్ను కృతార్థుణ్ణి చెయ్యి. నేను పలికే పలుకులు ప్రాబలుకులై మంగళ ప్రదాలయ్యేట్టు అనుగ్రహించు." (సశేషం)

వేదాన్తభేరినిధికి ఈ క్రిందివారు తమ పోషక చందా పంపినారు

1. పి.వెంకటేశ్వర్లు (తుడిచెర్ల - కర్నూలు జిల్లా)	-	రూ. 1500/-
2. విశాల్ ముక్త (అసీఫాబాద్)	-	రూ. 2000/-
3. చిరుమళ్ళ లక్ష్మి (కోరుట్ల)	-	రూ. 2000/-
4. ఎ.టి.ఆర్.గుప్త (కాకతీయనగర్, సికింద్రాబాద్)	-	రూ. 2000/-

కర్నాటక సంగీత త్రిమూర్తులు

– డా ॥ సరస్వతీ వాసుదేవ్

పూర్వం ఆశ్రమాల్లో ఋషులు తమ శిష్యులకు అన్ని విద్యలతో బాటు సంగీతం గూడా తప్పనిసరిగ నేర్పించేవారు. ఈ విధంగా వేదకాలం నుండి సంగీతం మానవ జీవితంతో పెనువేసుకుపోయింది. కాల ప్రవాహంలో జన జీవితంలో మార్పులతోబాటు సంగీతంలో కూడా కొన్ని మార్పులు జరిగాయి. 12వ శతాబ్దంలో భారతీయ సంగీతం ఉత్తర, దక్షిణ సంప్రదాయాలుగా విడిపోయింది. ఉత్తర భారతదేశ సంగీతానికి హిందూస్థానీ సంగీతమని, దక్షిణ భారతీయ సంగీతానికి కర్ణాటక సంగీతమని పేర్లు కలిగాయి.

నేటి ఆధునిక యుగంలో కూడ కర్ణాటక సంగీతం ఎంతో పరిపూర్ణత, ఆదరణ పొందుతున్నది. కర్ణాటక సంగీతంలో ఎందరో మహా వాగ్గేయకారులు తమ తమ రచనల ద్వారా సంగీత జ్ఞానాన్ని, సంగీతం ద్వారా మోక్షమార్గానికి సోపానాలు వేశారు. వారి సంగీత సేవ ఎప్పటికీ కూడ సంస్మరణీయమే. కర్ణాటక సంగీత త్రిమూర్తులుగా ప్రఖ్యాతి గాంచిన శ్రీ త్యాగరాజ స్వామి, శ్రీ ముత్తుస్వామి దీక్షితర్, శ్రీ శ్యామశాస్త్రి వారు కర్ణాటక సంగీతానికి ఒక నిర్దుష్ట రూపాన్ని రూపొందించి దాని సర్వతోముఖాభివృద్ధికి తమ జీవిత సర్వస్వాన్ని ధారపోసి సకల శోభాయమానంగా భక్తితత్త్వంతో రూపుదిద్దారు. వారు మహారాజులు ఇవ్వజూసిన ధనకనక వస్తు వాహనాలను తృణప్రాయంగా ఎంచారు. ధర్మబద్ధ జీవనులై వారు ఇష్టదైవ సన్నిధినే కోరుకున్నారు.

శ్రీ త్యాగరాజస్వామి ఇష్టదైవం శ్రీరామచంద్రుణ్ణి భక్తితో సేవించి

తరించడానికి ఈ సంగీతాన్నే మార్గంగా ఎంచుకున్నారు. ఈయన సప్త స్వరాలనూ సప్త సుందరులుగా ఉపాసించారు. తాను ఎన్ని కష్టాలు పడినా రామభక్తిని వీడని పరమ భక్తాగ్రేసరుడు. వీరు రామునితో సంభాషిస్తున్నట్లుగానూ, మొరపెట్టుకుంటున్నట్టుగానూ కీర్తనలు సరళమైన పదజాలంలో వ్రాశారు. ఉదా ॥ అసావేరి రాగంలో "రారా మాయింటి దాకా రఘు వీర సుకుమార',' మోహనరాగంలో – 'నను పాలింప నడచి వచ్చితివా" ఈ విధంగా కొన్ని కీర్తనలలో సరళమైన భాషను చూడవచ్చు. కొన్ని కీర్తనలు సంస్కృత భాషలోనూ వ్రాసిన వారి భాషా పాండిత్యము అమోఘము. త్యాగరాజస్వామి ధన్యాసి రాగంలో గల "సంగీత జ్ఞానము భక్తి వినా సన్మార్గము గలదే " అను కీర్తనలో సంగీతం దైవ సాన్నిధ్యాన్ని పొందుటకు సన్మార్గము అని తెలిపారు. అంతేగాక సారమతి రాగ కృతిలో "సంగీత జ్ఞాన విహీనులకు మోక్షము గలదా" అని ప్రశ్నించారు. ఈ విధంగా త్యాగరాజ స్వామి సంగీతం యొక్క గొప్పదనాన్ని మరియు సంగీతం ద్వారాఎన్నో విషయాలను ప్రజలకు సందేశాత్మకంగా యాత్రలు చేస్తూ తన భక్తి అమృతాన్ని పంచారు. ఒకసారి వారు తిరుమల యాత్రకు స్వామి దర్శనం కోసం గుడి లోపలకి వెళ్ళగా అప్పుడు తెరవేసి స్వామికి నైవేద్యం, హారతి సమర్పిస్తున్నారు. అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి దర్శనం ఆలస్యం కావటం భరించలేని ఆ పరమ భక్తుడు "తెరతీయగ రాదా నాలోని మత్సరమును" అనే కీర్తన గౌళిపంతు రాగంతో పాడగా తెర తొలగిపోయి స్వామి దర్శనం కావించుకొన్న మహాభాగ్యశాలి. ఇటువంటి సంఘటనలు వారి జీవితంలో చాలా జరిగాయియి.

త్యాగరాజస్వామి కేవలం సంగీత చరిత్రలో నిలిచే కీర్తనలే కాక సీతారామ విజయం, ప్రహ్లాద విజయం, నౌకా చరిత్రం వంటి గేయ

నాటకాలు కూడా రచించి శ్రీరామకథాగానంతో, రామధ్యానంతో నాదోపాసన చేసి తరించారు. ఈ విధంగా వీరు కర్ణాటక సంగీతానికి చేసిన సేవ ఎన్నటికైనా కొనియాడదగినది.

క్రీ॥శ॥ 1775 - 1835 కాలానికి చెందిన ముత్తుస్వామి దీక్షితర్ సంగీత త్రిమూర్తిత్రయంలో రెండవ వారు. కర్ణాట సంగీతానికి తన అమూల్య రచనానిధిని అందచేసి భారతీయ సంగీత చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన మహానుభావుడు. వీరు రచించిన గణపతి కృతులలో 'హంసధ్వని' రాగంలో గల "వాతాపి గణపతిం భజే" అనే కీర్తన విననివారుండరు. వాగ్గేయ కారులలో ఎక్కువ కీర్తనలు గణపతిపై రచించిన వారిలో ముత్తుస్వామి దీక్షితర్ అగ్రగణ్యులు అని చెప్పాలి. వీరు గణపతిపై 26 కీర్తనలు 26 రాగాలలో రచించారు. 'వేగవాహిని' రాగంలో మాత్రం 2 కీర్తనలు రచించారు. ఇవే కాకుండా వీరు నవగ్రహ కీర్తనలు, నవావర్ణ కృతులను కూడా రచించారు. దీక్షితర్ ప్రతి సంగీత రచనలో ఎన్నో గొప్ప సంగీత, సాహిత్య విషయాలు, మంత్ర, తంత్ర, తత్త్వ రహస్యాలు గోచరిస్తాయి. వీరు మహాగణపతి సంపూర్ణ అనుగ్రహంతో గణపతి తత్త్వాన్నే కాకుండా సగుణ, నిర్గుణ, రూపనామ గుణభేదాలతో గాన ఉపాసన యోగ శాస్త్రాలను కూడా సవివరంగా కీర్తనల ద్వారా సంగీత సరస్వతిని ఉపాసించారు. వీరి కీర్తనలో సోऽహం బ్రహ్మాస్మి అనే తత్త్వం పూర్తిగా జీర్ణించుకొని పోయి ఉంటుంది.

త్రిమూర్తులలో ఒకరైన శ్యామశాస్త్రి తన సంగీత రచనల ద్వారా కర్ణాటక సంగీతమునకు చేసిన సేవ ఎంతో ఉన్నతమైనది. వీరి జీవిత కాలము 1762 - 1827. శ్యామశాస్త్రి దేవీ ఉపాసకులు. ఎన్నో సార్లు దేవీ సాక్షాత్కారాన్ని పొందారు. తమ సమకాలికులైన ముత్తుస్వామి దీక్షితర్‌కు

శ్రీ విద్యను ఉపదేశించినారు. దేవీ పూజా సమయంలో ధ్యానమందు నిమగ్నుడైనపుడు ఇహలోకం మరచి భక్తి పారవశ్యంతో భావావేశమున వ్రాసిన కృతులే వీరి రచనలు. వీరి కృతుల యందు సాహిత్యము తల్లితో తనయుడు మొరపెట్టుకున్నట్లు వుండును. ప్రతి రచనలోనూ ఇదే భావమును చూడవచ్చు.

శ్యామశాస్త్రి మొదటగా 'స్వరజతి' అనే సంగీత రచనకు సభాగాన యోగ్యత కలిగించిన వాగ్గేయకారుడు. వారు ముఖ్యంగా మూడు రాగాలలో రచించిన స్వర జతులు రత్నత్రయంగా ప్రసిద్ధి పొంది సభా గానాలలో తరచూ ప్రదర్శింపబడుతూ ఉంటాయి. అవి భైరవి రాగంలో 'కామాక్షి అను దినము', తోడి రాగంలో 'రావే హిమగిరి ', యదుకుల కాంభోజి రాగంలో 'కామాక్షి నీ పద యుగమే స్థిరమని' వీరి ప్రతి రచనలోనూ ఒక వైవిధ్యము, ప్రత్యేకత కలిగి ఉంటాయి. ఉదా ॥ భైరవి రాగ స్వరజతిలో ఈ రాగ 'మూర్ఛన'నుసరించి ఆరోహణ క్రమంలో వరుసగా స, రి, మ, ప, ద,స అను స్వరాక్షరాలతో ప్రారంభమవుతుంది. అంతేకాక తాళంలో కూడా ఎంతో వైవిధ్యాన్ని చూపారు. అపూర్వ రాగాలలో కృతులను రచించిన ఘనత కూడా వారిదే. 'ఉదా ॥ చింతామణి రాగంలో–దేవీబ్రోవ సమయమిదే' త్రిలోకమాత నన్ను బ్రోవు" 'ఫరజురాగంలో, మాయమ్మ అని నే పిలిచితే - ఇవే కాక మరెన్నో అపూర్వ రాగాలలో రచించారు. శరభ నందన తాళంలో పల్లవి రచన చాపుతాళంలో వీరి వైవిధ్యం, నేర్పు అన్నా వీరికి దైవానుగ్రహ ప్రసాదములే. వీరికి తమిళ, తెలుగు, సంస్కృత భాషలలో గొప్ప పాండిత్యం కూడా ఉంది.

వీరు ఒకే స్వరమెట్టు కలిగిన కృతులను కూడా రచించారు. అవి కళ్యాణి రాగంలో 'బిరాన వరాలిచ్చి' అని తెలుగులోనూ, 'హిమాద్రిసుతే'

సంస్కృతంలోను రచించారు. వీరు రాగంలోనే కాకుండా ఒకే కీర్తనకి రెండు తాళక్రమాల్లో పాడు విధానం కూడా సూచించారు. 'అది సావేరి రాగంలో శంకరు చంద్రముఖీ' ఈ కీర్తనకి రూపక తాళంలోనూ, తిశ్రగతి ఆది తాళంలోనూ వీరు కూర్చడం జరిగింది. ఈ విధంగా కర్ణాటక సంగీతానికి ఒక సంపూర్ణత్వమును కలిగించడానికి ప్రపంచ దేశ సంగీతాలలో కర్ణాటక సంగీతాన్ని విశిష్ట స్థానంలో నిలపడానికి ఎంతో కృషి చేసిన మహనీయులు శ్రీ శ్యామశాస్త్రి.

"కృష్ణ లీలా తరంగిణి" రచించిన నారాయణ తీర్థులు 17వ శతాబ్దమునకు చెందినవారు. "కృష్ణలీలా తరంగిణి" అనగా "కృష్ణుని లీలలు తెలుపు అలలు" అని అర్థము. సంస్కృత భాషలో మిక్కిలి శ్రేష్ఠమైన నృత్య నాటకమిది. దీని యందు 12 తరంగాలు కలవు. వారి గ్రంథంలో శ్రీకృష్ణ జననం నుండి రుక్మిణి కళ్యాణం వరకు వర్ణించబడినది. ఇందలి రచనలు కీర్తనలు రూపంలో పల్లవి, అను పల్లవి, చరణం కలిగి యుంటాయి. కీర్తనలుగా మాత్రమే గాక శ్లోకాలు, చూర్ణికలు, దరువులు, ద్విపదలు రూపంలో ఉన్నాయి. అహరి, మంజరి, ద్విజావంతి, కర్ణాటక సారంగ, గౌరి వంటి అపూర్వ రాగాలలో 'మంగళ కావేరి' అను కొత్త రాగంలోనూ కొన్ని రచనలు కలవు. నేటికి కూడా కచ్చేరీలలో, నృత్య కార్యక్రమాలలో తరంగాలు వింటున్నాము.

క్షేత్రయ్య పదముల రచయితలలో ప్రథముడు. వీరు 17వ శతాబ్దంలో జీవించియుండినారు. వేంకట ముఖి సమకాలికుడు. మువ్వ గోపాల ముద్రలో వారు సుమారు 4,000 పైగా పద రచనలు కావించి యున్నారు. కానీ నేడు కొన్ని వందల సంఖ్యలో మాత్రం వారి రచనలు లభ్యమవుతున్నాయి. వీరు మధుర భక్తికి పరాకాష్ఠ అయిన శృంగారంలో పదాలు వ్రాశారు. వీరి పదాల్లోని సాహిత్యం దృశ్యం కళ్లకు కట్టినట్టుగా ఎంతో మధురంగా ఉంటుంది. వీరు పురాతన రాగాలైన సింధు, కాఫీ, సైంధవి, ఘంట, గౌరి, నవరోజ, గౌళి పంతు వంటి రాగాలలో రచనలు కావించి రాగ స్వరూపము తక్కువ పరిధిలో ఉన్నప్పటికీ, తమ రచనలలో సంపూర్ణంగా దాస సాహిత్యానికి, కర్ణాటక సంగీతానికి పునాదులు వేసిన వారు పురందరదాసు. కర్ణాటక సంగీతంలో నేటికి ఎప్పటికీ కూడా తొలి పాఠాలుగా ఉన్న సరళీ, జంట, అలంకారాలు, పిళ్ళారి గీతాలు, ఘన రాగ గీతాలు ఇవన్నీ కూడా వీరు వ్రాసినవే. అందుకే వారిని 'కర్ణాటక సంగీత పితామహుడు'గా పిలుస్తారు. వీరు కేవలం వాడుకలో ఉన్న రాగాలే కాకుండా మాళవి, కళ్యాణి, వసంతభైరవి, మధుమాలిని వంటి అపూర్వ రాగాలలో పురందర విఠల అను ముద్రతో రచించారు. త్యాగరాజు స్వామి రచించిన ప్రహ్లాద భక్తి విజయంలో పురందర దాసుల వారిని

" దురిత వ్రాతము లెల్లను
బరిమార్చెడి హరి గుణముల బాడుచు నెపుడున్,
బరవశుడై వెలయు పురం
దరదాసుని మహిమములను దలచెద మదిలోన్ "

అని కొనియాడారు. ఈ విధంగా పురందరదాసులవారు కర్ణాటక సంగీతానికి ఆది గురువై సంగీతానికి ఎనలేని సేవ చేశారు.

వేదాన్తభేరినిధికి ఈ క్రిందివారు తమ పోషక చందా పంపినారు

1. ఎన్.సుబ్బాయమ్మ గారు (కంచికచర్ల) - రూ. 10,000/-
2. కె.కరుణామూర్తి గారు (ఆరణి) - రూ. 2000/-

ముణ్డకోపనిషత్తు

(గత సంచిక తరువాయి)

ప్రథమ ముణ్డకం - ద్వితీయ ఖణ్డము :

1. సర్వద్రష్టలైన కవులు (ఋషులు) వేదమన్త్రాలలో ఏయే అగ్నిహోత్రాది కర్మలను చూచారో అవన్నీ సత్యమే. ఋగ్యజుస్సామగాన రూపంలో మూడు విధాలుగా వున్న మూడు వేదాలలో అవి అనేక విధాలుగా విస్తరించి వున్నాయి. సత్య ప్రియులారా వానిని (ఆ కర్మలను) మీరు నియతంగా ఆచరించండి. మీరు మీ పుణ్యకర్మ ఫలాలను అందుకోడానికి ఇదే మార్గము.

2. ఎప్పుడు సమిధలచే హోమాగ్ని బాగుగా ప్రజ్వలితమై జ్వాలలు తాండవిస్తూ ఉంటాయో అప్పుడు ఆజ్యభాగాల మధ్య ఆహుతులను (అగ్నయే స్వాహా అను మన్త్రాలతో) సమర్పించాలి.

3. ఎవని అగ్నిహోత్రం (అమావాస్య నాడు చేసే) దర్శమనే యాగం లేనిదో, (పౌర్ణమినాడు చేయు) పౌర్ణమాసయాగం లేనిదో, చాతుర్మాస్య యాగం లేనిదో (చేయబడనిదో), ఆగ్రాయణి యాగం లేనిదో (చేయబడనిదో), అతిథులు లేనిదో (అతిథులు లేకుండా యాగం చేయబడినదో), వైశ్వదేవయజ్ఞం చేయబడనిదో, శాస్త్ర విధివిధానంగా చేయబడనిదో (శాస్త్రం చెప్పిన విధానానికి విరుద్ధంగా ఆహుతులు ఇవ్వబడినదో), అట్టి అగ్నిహోత్రం గల వానిని అది సప్తపురుషపర్యన్తం (ఏడు లోకాల వరకు) దేనిని పొందకుండా బాధిస్తుంది. (శరదృతువు మొదలగు ఋతువులలో నూతనాన్నంతో చేసే యాగాన్ని ఆగ్రాయణం అంటారు).

4. కాలీ, కరాలీ, మనోజవా, సులోహితా, సుధూమ్రవర్ణా, స్ఫులింగినీ,

విశ్వరూపీదేవి- అను ఏడు అగ్నిలో వేల్చబడే ఆహుతులను గ్రహించు సప్తజ్వాలలు అగ్నిహోత్రానికి ఏడు నాలుకలు.

5. అగ్నిహోత్రం యొక్క ఈ కాలీ కరాలీ మొదలగు సప్తజిహ్వాలు దేదీప్యమానంగా ప్రజ్వలించే సమయంలో ఎవడు కాలాతిక్రమణ కాకుండా (ఏ సమయంలో ఆహుతులు వేయాలో ఆ సమయాన్ని దాటకుండా సకాలంలో) ఆహుతులను వేస్తూ అగ్నిహోత్ర కర్మను అనుష్ఠిస్తాడో ఆ యజమానిని ఆ ఆహుతులు సూర్యకిరణాల రూపంలో దేవేంద్రుని యొక్క స్వర్గలోకానికి తీసుకపోతాయి.

6. తేజోవంతంగా ప్రకాశిస్తున్న ఆ ఆహుతులు సూర్యకిరణాల రూపాలను దాల్చి రండి ! రా రండి ! అని యజమానిని ఆహ్వానిస్తూ ఇది నీ పుణ్యకర్మ వలన లభించిన పవిత్ర బ్రహ్మలోకం - అని ప్రియమైన వాక్కులను పలుకుతూ, స్తుతిస్తూ (పొగడుతూ) తీసుకపోతున్నవి.

7. యజ్ఞాన్ని నిర్వర్తించు (16 మంది ఋత్విక్కులు, యజమాని, యజమాని భార్య కలిపి) పద్దెనిమిది మంది అస్థిరమైన తెప్పలు గదా ! (పద్దెనిమిది అంగాలతో కూడిన యజ్ఞ కర్మలు దుర్బలములైన తెప్పలువంటివి). వివేకం లేని మూర్ఖులు ఈ కర్మలను శ్రేయస్సాధనలుగా భావించి సంతోషిస్తూ మరలా మరలా జనన మరణాలను పొందుతూ సంసార చక్రంలో పడి తిరుగుతూంటారు. (జ్ఞానం లేని ఈ కర్మ దుఃఖానికి మూలమని ఈ మన్త్రంలో నిందించారు).

8. అవిద్య మధ్యలో ఉంటూ తామే ధీరులమని, పణ్డితులమని తలంచుచున్న ఈ మూఢులు గుడ్డివానిచే తీసుకపోబడే గుడ్డివాని వలె ముసలితనం, రోగాలు మొదలైన అనేక అనర్థాలతో పీడింపబడుతూ (కర్మ ఫలంచే) ఊర్ధ్వలోకాలకు, (కర్మ ఫలం క్షీణించగానే) అధోలోకాలకు వస్తూ పోతూ (రాకడ పోకడల గల్గి) పరిభ్రమిస్తూంటారు.

రామావతార ప్రశస్తి

- రేవూరు శోభాదేవి

"రామో విగ్రహవాన్ ధర్మః" అని రాక్షసుడైన మారీచుడే అన్నాడంటే రాముని గొప్పతనం తేటతెల్లమౌతుంది. దశరథ కుమారుణ్ణని, మానవ మాత్రుడనని రాముడు చెప్పుకున్నాడు. ఒక సామాన్య మానవునిలా కష్టసుఖాలను అనుభవించాడు.

దశరథుడు పుత్రవాత్సల్యంతో మొదట నిరాకరించినా వసిష్ఠుడు అనునయించగా రామలక్ష్మణులను విశ్వామిత్రుని వెంట యాగరక్షణ కొరకు పంపుతాడు. విశ్వామిత్రుని అనుజ్ఞ మేరకు స్త్రీ అయినా తాటక వధ చేశాడు. విశ్వామిత్రుడు ఇచ్చిన శస్త్రాస్త్ర సంపదతో యాగరక్షణ చేశాడు. లోకోపకారమే ధ్యేయమైన విశ్వామిత్రుడు రామునిచే అహల్యకు శాప విమోచనం కలిగించి మిథిలకు తీసుకొని వచ్చి శివధనుర్భంగం చేయించి సీతారాముల కల్యాణం జరిపించి తపస్సుకోసం తాను హిమాలయాలకు చేరాడు.

రాముడు అయోధ్యకు బయలుదేరగా దారిలో పరశురాముడు –"శివుని విల్లు విరిచిన రామా! నీవు ఈ విష్ణు ధనుస్సును ఎక్కుపెట్టమని " సవాలు విసిరాడు. రాముడు విల్లందుకొనగా పరశురామునకు ఈ రాముడే విష్ణువని అవగతమై పుణ్య లోకాలను కోల్పోయి మహేంద్రగిరికి వెళ్ళాడు. నలుగురు కొడుకులు, కోడళ్ళు అయోధ్యలో రాజగృహప్రవేశం చేశారు. తర్వాత భరత శత్రుఘ్నులు భార్యలతో మేనమామ వెంట తాతగారింటికి వెళ్ళారు. కొంతకాలానికి రాముని పట్టాభిరామునిగా చూడాలని దశరథుడు ఆరాట పడ్డాడు.

తండ్రి సమక్షంలో కైకేయి కోరినట్లుగా రాముడు వనవాసానికి సిద్ధపడ్డాడు. తన పట్టాభిషేకం ఆగిపోయిందని బాధపడుతున్న తల్లిని ఓదార్చి, వెంట వస్తానన్న తల్లికి హితవు పలికి, ఆమె దీవెన లందుకున్నాడు. సీతాలక్ష్మణులతో వనవాసానికి బయలుదేరాడు.

కోసల దేశం దాటి శృంగిభేరపురంలో గుహుని సహాయంతో నావలో

గంగానదిని దాటారు. భరద్వాజుని సలహా మేరకు చిత్రకూటంలో నివాసం ఏర్పాటు చేసుకున్నారు. తండ్రి పరమగతిని పొందాడని భరతుని ద్వారా తెలుసుకొని, దుఃఖించి పిండప్రదానం చేశాడు. భరతుడు సకల సంభారాలతో గురువులతో, తల్లులతో వచ్చి రామునికే రాజ్యం అప్పగించాలని ఎంతో ప్రయత్నించాడు. రాముడు భరతునికి ధర్మబోధ చేశాడు. చివరకు భరతుడు రామ పాదుకలను శిరస్సున ధరించి "పదునాలుగు సంవత్సరాలు ఈ పాదుకలు రాజ్యమేలుతాయి. మరునాడు రాముడు కనబడకపోతే తాను అగ్ని ప్రవేశం చేస్తానని" శపథం చేశాడు. భరతుడు వెళ్ళాక రాముడు అక్కడ నుండి అరణ్యంలోనికి ప్రవేశిస్తాడు.

దండకారణ్యంలో ప్రవేశించిన రాముడు ఎందరో ఋషులు, మునులను కలుసుకుంటాడు. వారికి అపకారం చేసే రాక్షసులను సంహరిస్తానని ప్రతిజ్ఞ చేశాడు. అగస్త్యుడిచ్చిన ఆయుధాలను, వరుణుని వద్ద వైష్ణవ ధనుస్సును తీసుకొని ఆముని సలహాప్రకారం పంచవటిలో నివాసం ఏర్పరచుకుంటారు. మునులే రామునికథ నడిపిస్తున్నారా! అనిపిస్తుంది.

దండకారణ్యంలో వుండే రావణుని సోదరి శూర్పణఖ రాముని చూచి మనసుపడి ముక్కు చెవులు కోల్పోయింది. అవమానంతో ఖరదూషణాదులను ససైన్యంగా పంపింది. వచ్చిన పదునాల్గు వేలమంది సైన్యాన్ని రాముడొక్కడే అంతం చేయగా ప్రతీకారంతో లంకలోని రావణుని రెచ్చగొట్టింది. శూర్పణఖ ద్వారా సీత అందచందాలను విని రావణుడు కామమోహితుడైనాడు. మారీచుని సలహాను త్రోసిపుచ్చి మాయ లేడిగా వచ్చి సీతను భ్రమింపజేయమని రావణుడు పట్టుపట్టాడు. రాముడు మాయలేడి కొరకు వెళ్ళడంతో ఒంటరిగా వున్న సీతను రావణుడు తెచ్చి లంకలో అశోకవనంలో పెట్టాడు. రాముడు సీతకోసం సుగ్రీవుని సహాయంతో నాలుగుదిక్కులకు వానరవీరులను పంపగా హనుమంతుడు లంకలో వున్న సీతమ్మజాడ తెచ్చాడు. రాముడు సముద్రముపై వారధి కట్టి సకుటుంబ సపరివారంగా రావణుని అంతమొందించి సీతమ్మతో అయోధ్యకు వచ్చి పట్టాభిషిక్తుడై పదునొకండు వేల సంవత్సరాలు ప్రజారంజకంగా పరిపాలించాడు. **(సశేషం)**

వార్తలు

(01). 02-10-2021వతేది శనివారం ఏకాదశి సందర్భంగా భగవద్గీత 18 అధ్యాయముల పారాయణ జరిగినది.

(02). 26-09-2021వ తేది ఆదివారం నాడు శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో త్రినేత్ర వైద్యాలయ ట్రస్టు బోర్డు సమావేశం జరిగినది.

(03). 04-10-2021వ తేది సోమవారం మాసశివరాత్రి సందర్భంగా ఆశ్రమ శివాలయంలో ప్రదోషకాలంలో శ్రీ నర్మదేశ్వర మహాదేవునకు రుద్రాభిషేకం, బిల్వార్చన జరిగినది.

(04). 10-10-2021వ తేది ఆదివారం నాడు శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ఆశ్రమ పరిపాలనా సంఘ సమావేశం జరిగినది.

(05). 12-10-2021వ తేది మంగళవారం సప్తమినాడు దేవీ నవరాత్రుల సందర్భంలో ఆశ్రమంలో శ్రీ సరస్వతీ దేవికి షోడశోపచార పూజ జరిగినది. సహస్రనామార్చన, లలితా సహస్రనామ పారాయణల అనంతరం మధ్యాహ్నం భక్తులకు అన్న సంతర్పణ జరిగినది

13-10-2021వ తేది బుధవారం దుర్గాష్టమి సందర్భంగా శ్రీదుర్గా దేవికి షోడశోపచార పూజ జరిగినది. సహస్రనామార్చన, లలితాసహస్ర నామ పారాయణానంతరం భక్తులకు అన్నసంతర్పణ జరిగినది. 14-10-2021వ తేది గురువారం నాడు మహానవమి సందర్భంగా శ్రీ లక్ష్మీదేవికి సహస్రనామ కుంకుమార్చన, లలితాసహస్రనామ పారాయణ జరిగినది. అనంతరం భక్తులకు అన్న సంతర్పణ జరిగినది.

(06). 20-10-2021వ తేది బుధవారం ఆశ్వయుజ పూర్ణిమ సందర్భంగా ఆశ్రమంలో గురుపాదుకా పూజ, గిరిజన కాలనీలో పూజ, భజన అన్నదానం జరిగినది. 23-10-2021వ తేది కృత్తిక సందర్భంగా ప్రదోషకాలంలో శ్రీ సుబ్రహ్మణ్యస్వామికి అభిషేకం అర్చన జరిగినది.

(07). ఆశ్రమ కంటి ఆసుపత్రిలో సెప్టెంబరు నెలలో ఓ.పి. విభాగంలో 481 మందికి కంటి పరీక్షలు చేసి తగు చికిత్సలు చేయబడినవి. ఐ.ఓ.ఎల్ సర్జరీ విభాగంలో 73 మందికి కంటి పొరలు తీసి కళ్ళలో ఉచితంగా లెన్సులు అమర్చబడినవి.

ఆశ్రమంలో దేవీనవరాత్రులలో కుంకుమపూజ
మరియు అన్నసంతర్పణ

Regd.No. TRP / 123 / 2021 - 23 November 2021 Rs.10/- R.No.8139/63
Date of Publication 26-10-2021, Permitted to post : 29th, 30th every month.

శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ప్రతిరోజు యోగాసన అభ్యాసాలు

ఈ పేజీ స్థల దాతలు

సుభద్రా చారిటబుల్ ట్రస్టు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం



30-09-2021 వ తేది శుకబ్రహ్మాశ్రమమునకు విచ్చేసిన వశిష్ఠాశ్రమ స్థాపకులు
శ్రీ స్వస్వరూపానందగిరి స్వాములవారు, వారి బ్రహ్మవిద్యాపాఠశాల విద్యార్థులు

Regd.No. TRP / 123 / 2021 - 23 November 2021 Rs.10/- R.No.8139/63

Date of Publication 26-10-2021, Permitted to post : 29th, 30th every month.

శ్రీ శుకబ్రహ్మాశ్రమంలో ప్రతిరోజు యోగాసన అభ్యాసాలు

ఈ పేజీ స్థల దాతలు

సుభద్రా చారిటబుల్ ట్రస్టు

హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం

వేదాంతభేరి

నవంబర్ 2021 రూ. 10/-

ఆశ్రమంలో దేవీనవరాత్రులలో కుంకుమపూజ
మరియు అన్నసంతర్పణ